f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
20-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 139
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఆషాఢ మాసం, మంగళవారం, తిథి : విదియ మ.01.07 వరకు, నక్షత్రం: పునర్వసు, సా : 10.36 వరకు, వర్జ్యం: ఉ.07.31-09.18 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.23-09.15 వరకు, రాహుకాలం: మ.03.33-05.11 వరకు



## ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్

రష్యా అధ్యక్షుడికి తిక్క రేగింది..
భారీ క్షిపణులతో దాడి..
1000 మంది ఉక్రెయిన్ బలగాలను బలిగొంది 2



# మళ్లీ మనమే గెలుస్తాం

కాళేశ్వరంతో పాటే పాలమూరు ప్రాజెక్టు పూర్తయ్యేది

కాంగ్రెస్ నేతలు కోర్టుకు వెళ్లడంతోనే ఆలస్యం

హరితహారంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జోకులేశారు..

జంటజలాశయాలకు గోదావరి జలాల తరలింపు

త్వరగా ప్రాజెక్టులను పూర్తి చేయించే బాధ్యత నాదే

తుమ్మలూరు హరిత సభలో సీఎం కేసీఆర్

తెలంగాణ ఏర్పడిన కొత్తలో భయంకరమైన పరిస్థితి ఉండే అని కేసీఆర్ గుర్తు చేశారు. నీళ్లు లేక ఇబ్బంది పడ్డాం. తద్వారా చెట్లను పెంచాలని నిర్ణయించాం. వానలు వాపస్ రావాలె.. కోతులు వాపస్ పోవాలె అని నేనే పాట రాశాను. పచ్చదనం ఉంటేనే వర్షాలు వస్తాయి. చెట్లు నాటడం ఏందని చాలా మంది నవ్వారు.. -కేసీఆర్

## మహేశ్వరానికి మెడికల్ కాలేజీ

సీఎం కేసీఆర్ వరాల జల్లు

## 26 నుంచి రైతుబంధు నిధులు విడుదల

ప్రభుత్వ ప్రకటనతో రైతులు హర్షం

## ఉద్యోగులకు శుభవార్త..

2.73శాతం డీఏ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు..



9వ విడత హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన కేసీఆర్



# పోటెత్తిన వరదలు

## వరదలతో సిక్కిం అతలాకుతలం

ఇక్కట్ల పాలవుతున్న పర్యాటకులు

మరో 300 మంది పర్యటకులను రక్షించిన అధికారులు

న్యూఢిల్లీ, జూన్ 19 : కుంభవృష్టిగా కురుస్తున్న వర్షంతో సిక్కిం అతలాకుతలమవుతోంది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు భారీగా వరదలు పోటెత్తాయి. ఈ వరదల్లో సుమారు 3,500 మంది పర్యాటకులు ఉత్తర సిక్కిం జిల్లాలో చిక్కుకుపోయినట్లు అధికారులు తెలిపారు. వారిలో దేశీయ పర్యాటకులతోపాటు విదేశీయులు కూడా ఉన్నారు. గురువారం నుంచి ఉత్తర సిక్కింలోని మంగాన్ జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న విషయం తెలిసిందే. దీంతో పెంగాంగ్ సప్లయ్ ఖోలా వద్ద మంగాన్ జిల్లా కేంద్రం నుంచి చుంగ్‌థాంగ్ వెళ్లే రోడ్డును వరద ..మిగతా 2లో

పైసలు పోయినా ఫర్వాలేదు..

## పంటలు కాపాడాలి

అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం



పూర్తి వివరాలు.. 2లో

## ఎఫ్‌ఆర్వో శ్రీనివాస్ రావు భార్యకు డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం..



డిప్యూటీ తహసిల్దారుగా నియామక పత్రం అందించిన కేసీఆర్ 2



## ముగిసిన గవర్నర్ పాలన

370 ఆర్టికల్ రద్దు తరవాత కుదుట పడ్డ పరిస్థితి 2

ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్

# రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ విడుదల చేయాలి

సీఎం కేసీఆర్‌కు బండి సంజయ్ లేఖ..!



వివరాలు.. 11లో

# దొరల ప్రభుత్వం వద్దు..

## ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందాం : భట్టి

తెలంగాణ సంపదను దోచేసింది కేసీఆర్ కుటుంబమే

తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసమే నా పాదయాత్ర: భట్టి విక్రమార్క



**నల్గొండ, జూన్ 19 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా నకిరేకల్‌లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుంది. అందులో భాగంగా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఆ సభలో భట్టి మాట్లాడుతూ.. పాదయాత్ర తన స్వార్థం కోసం చేయడం లేదని.. సమస్త తెలంగాణ ప్రజల ప్రయోజనం కోసమే పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ చేతిలో పెడితే కేసీఆర్ అప్పులపాలు చేశాడని ఆరోపించారు. సాగునీరు ఇవ్వడంలో.. రైతుల రుణమాఫీలలో విఫలమయ్యారని భట్టి అన్నారు. 100 సంవత్సరాలకు సరిపోయే తెలంగాణ సంపదను కేసీఆర్ కుటుంబం దోచేసిందని విమర్శించారు. కేసిఆర్ లాంటి వారు ఈ దేశంలో చాలామంది ..మిగతా 2లో



## చెన్నైని ముంచెత్తిన భారీ వర్షం

ఎండవేడిమి నుంచి ప్రజలకు ఉపశమనం

భారీ వర్షంతో స్కూళ్లకు సెలవు ప్రకటన 2

విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం

# పలు రైళ్లు రద్దు

ప్రకటన విడుదల చేసిన దక్షిణ మధ్య రైల్వే

వారంపాటు 23 ఎంఎంటిఎస్ సర్వీసుల రద్దు

సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ వెల్లడి



హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో పలు రైలు సర్వీసులు రద్దు అయ్యాయి. ఈ మేరకు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ఈనెల 19వ తేదీ సోమవారం నుంచి 25వ తేదీ వరకు పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ వెల్లడించారు. హైదరాబాద్ జంట నగరాల్లో ప్రజలకు సర్వీసులు అందించే 23 ఎంఎంటీఎస్ రైళ్లను సోమవారం నుంచి వచ్చే ఆదివారం వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. 28 రైళ్లను వారం రోజుల పాటు రద్దు చేయగా.. ఆరు రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇక ..మిగతా 11లో



# రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవం

రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం వృద్ధి

ట్వీట్ చేసిన మంత్రి హరీష్ రావు

మొక్కలు నాటిన ఎంపి సంతోష్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో ఎంతో పచ్చదనం పెరిగింది : ఎంపి సంతోష్

**హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా హరితోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నిరకాల మౌలిక వసతులతో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నదని ..మిగతా 2లో

## దశాబ్ది ఉత్సవాల్లో నేడు విద్యాదినోత్సవం

విద్యారంగ విజయంపై కార్యక్రమాలు

22న సంగారెడ్డి జిల్లాలో కేసీఆర్ పర్యటన



**హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్):** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాదినోత్సవం విజయోత్సవాలు నిర్వహించనున్నారు. విద్యా దినోత్సవం సందర్భంగా అన్ని గ్రామాల్లో విద్యార్థులు ర్యాలీలు తీయనున్నారు. ఆ రోజున పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి, తొమ్మిదేళ్ల విద్యారంగంలో పాఠశాల ప్రగతి, విద్యారంగంలో సాధించిన విజయాలు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ..మిగతా 2లో

### మంచిమాట

కేవలం ఊహలతోనే కాలాన్ని గడిపితే ప్రయోజనం ఉండదు. నారు పోసినంత మాత్రాన పంట పండదు కదా.

శుభోదయం

Follow : @Manamnews
మంగళవారం | హైదరాబాద్
20 | 06 | 2023
www.manamnews.com
epaper.manamnews.com

## ముగిసిన గవర్నర్ పాలన

శ్రీనగర్, జూన్ 19 (మనం న్యూస్): జమ్మూ కశ్మీరులో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత గవర్నర్ పాలనలో ఐదేళ్లు పూర్తయ్యింది. ప్రజా ప్రభుత్వం లేకుండా సోమవారంతో ఐదేళ్లు పూర్తయిన జమ్మూ కశ్మీరులో వెంటనే ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నేషనల్ కాన్ఫరెన్స్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. 2019 ఆగస్టు 15న జమ్మూ కశ్మీరుకు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసింది. రాష్ట్రాన్ని జమ్మూ కశ్మీరు, లడఖ్‌లను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. సంకీర్ణ ప్రభుత్వానికి బిజెపి మద్దతును ఉపసంహరించుకోవడంతో పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తి 2018 జూన్ 19న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జమ్మూ కశ్మీరు మొదలైన చోటే భారత్‌లో ప్రజాస్వామ్యం అంత మైందని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఓమర్ అబ్దుల్లా వ్యంగ్య ంగా ట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యం తమ రక్తనాళాలలో ఉందని, అది తమ సంస్కృతని ఆయన పేర్కొన్నారు. భారత్ ప్రజా స్వామ్యానికి తల్లి లాంటిది, భారత్ ప్రజాస్వామ్యానికి ఆలయం వంటి మాటలన్నీ గొప్పగా ఉంటాయని, అంతర్జాతీయ సమాజం చీత్కరించుకుంటోందని ఆయన పేర్కొన్నారు. నేటితో జమ్మూ కశ్మీరు 5 ఏళ్ల కేంద్ర పాలనను పూర్తి చేసుకుందని, జమ్మూ కశ్మీరు మొదలైన చోట ప్రజాస్వామ్యం అంతమైందని ఆయన ట్వీట్ చేశారు. ఇలా ఉంగా బిజెపితో సహా వివిధ రాజకీయ పార్టీలు జమ్మూ కశ్మీరులో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తు న్నాయి. ఎన్నికల కమిషన్ వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటించాలని అవి డిమాంవ చేశాయి. 2014లో చివరిసారి జమ్మూ కశ్మీరులో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

## చెన్నైని ముంచెత్తిన భారీ వర్షం

చెన్నై, జూన్ 19 (మనం న్యూస్): తమిళనాడు రాజధాని చెన్నైని భారీ వర్షం ముంచెత్తింది. దీంతో గతకొన్ని రోజులుగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగర వాసులకు ఉపశమనం లభించినట్లయింది. చెన్నై, కాంచీపురం, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు తోపాటు రాజధాని పరిసరాల్లోనీ తీర ప్రాంతాల్లో ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు వాన దంచికొట్టింది. చైన్నైలోని మీనంబాక్కంలో ఉదయం 5.30 గంటల వరకు 13.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో పలు ప్రాంతాల్లో భారీగా వరద నీరు భారీగా నిలిచిపోయింది. వాహనాలు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంత రాయం ఏర్పడింది. సోమవారం మధ్యాహ్నం వరకు ఓ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో చెన్నైతోపాటు చుట్టుపక్కల జిల్లాల్లో ప్రభుత్వం స్కూళ్లకు సెలవు ప్రకటించింది. కాగా, భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. చెన్నై నుంచి బయల్దేరాల్సిన 12కుపైగా అంతర్జాతీయ విమనాలకు ఆలస్యమయింది. చెన్న పట్నానికి రావాల్సిన ఆరు విమానాలను బెంగళూరుకు దారి మళ్లించారు. అయితే ఈ నెల 21 వరకు చెన్నై, దాని చుట్టుపక్కల ఉన్న జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## పోటెత్తిన వరదలు

(మొదటిపేజీ తరువాయి)

ముంచెత్తింది. దీనివల్ల రోడ్డు కోతకు గురవడంతో పాటు కొన్ని చోట్ల కొండచరియలు విరిగిపడటంతో లెచెన్, లచుంగ్ ప్రాంతాల్లో ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యటకులు అక్కడి హోట ళ్లలోనే చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. దీంతో పర్యటకు లను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిక్కిం ప్రభుత్వం ప్రత్యే క చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే 1500 మంది పర్యటకులను వరద ప్రభావిత ప్రాంతం నుంచి తరలించారు. తా జాగా ఉత్తర సిక్కిం జిల్లాలోని లాచెన్, లాచుంగ్ ప్రాంతాల్లో చిక్కు కుపోయిన 300 మంది పర్యటకులను సురక్షిత ప్రాంతాలకు తరలిం చినట్లు అధికారులు వెల్లడించారు. వారికి భోజన, వైద్య సదుపాయా లను అందిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు తెలిపారు.

## రష్యా అధ్యక్షుడికి తిక్క రేగింది..

ఉక్రెయిన్: రష్యా ఆధీనంలో ఉన్న డొనెట్స్క్ లో పదే పదే దాడులు చేసి రెచ్చగొట్టినందుకు రష్యా కోపంతో భారీ క్షిపణులతో విచక్షణారహితంగా దాడి చేసి 1000 మంది ఉక్రెయిన్ బలగాలను బలిగొంది. ఈ మేరకు రష్యా రక్షణ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. రష్యా ఆధీనంలో ఉన్న ప్రాంతాలను ఒక్కొక్కటి గా తిరిగి స్వాధీనం చేసుకునే పనిలో ఉన్న ఉక్రెయిన్‌కు భారీ స్ట్రోక్ ఇచ్చింది పుతిన్ సైన్యం. కొద్దిరోజుల క్రితం రష్యా స్వాధీనం చేసుకున్న డొనెట్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ సాయుధులు కనీసం 35 సార్లు దాడులు చేశారు. దీంతో విసుగు చెందిన రష్యా బలగాలు భారీ మిసైళ్ళతో విరుచుకుపడి ఉక్రెయిన్ బలగాలపై దాడి చేసింది. ఈ భారీ విధ్వంసంలో కనీసం 1000 మంది ఉక్రెయిన్ సైన్యం నాశనమై ఉంటుందని అంచనా వేస్తున్నారు. గత కొంత కాలంగా క్యీవ్ సైన్యం డొనెట్స్క్‌లోని జనావాసాల మీద దాడులు చేస్తూ వాటిని రష్యా చేసిందని ఆరోపించే ప్రయత్నం చేస్తోందని, అందుకే వారికి బుద్ధి చెప్పాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతోంది రష్యా రక్షణ శాఖ. ఈ ప్రమాదంలో ఒకేరోజు భారీగా ప్రాణ నష్టం జరిగిందని ఉక్రెయిన్ వర్గాలు కూడా ప్రకటించాయి.

## గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతి

- నిర్ణయాన్ని తప్పు పట్టిన జైరామ్ రమేశ్

న్యూఢిల్లీ, జూన్ 19 : గోరఖ్‌పూర్‌కు చెందిన గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతి 2021ని ప్రకటించడం పట్ల మోదీ సర్కార్ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ప్రధాని మోదీ సారథ్యంలోని జ్యూరీ ప్రతిష్టాత్మక అవార్డుకు గీతా ప్రెస్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ అవార్డుకు గీతా ప్రెస్‌ను ఎంపిక చేయడం అపహాస్యమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. గీతా ప్రెస్‌కు గాంధీ శాంతి బహుమతిని ఇవ్వడం సావర్కర్, గాడ్సేలను సన్మానించడంలా ఉంటుందని ట్విట్టర్ వేదిక గా ఆయన పేర్కొన్నారు. అక్షయ ముకుల్ అనే రచయిత గీతా ప్రెస్..ిహిందూ భారత నిర్మాణం పేరుతో బయోగ్రఫీ రాశారని, ఈ పుస్తకం మహాత్మా గాంధీతో ముకుల్‌కు ఉన్న విభేదాల గురించి ప్రస్తావిస్తుందని జైరాం రమేష్ చెప్పుకొచ్చారు. ఇక ప్రపంచంలో అతిపెద్ద పబ్లిషర్స్‌లో గీతా ప్రెస్ ఒకటని, ఈ ప్రచురణ సంస్థ 14 భాషల్లో 41.7 కోట్ల పుస్తకాలను ప్రచురించిందని, 16.21 కోట్ల భగవద్గీత కాపీలను ప్రచురించిందని ప్రభుత్వం ఓ ప్రకటనలో పే ర్కొంది. ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక వికాసానికి గత శతాబ్ద కాలంగా విశేష సేవలందిస్తోన్న గీతా ప్రెస్ ప్రతిష్టాత్మక గాంధీ శాంతి బహుమతి 2021కి ఎంపిక కావడం విశేషమని ప్రధాని మోదీ పేర్కొన్నారు

# మళ్లీ మనమే గెలుస్తాం..



రంగారెడ్డి, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణలో మళ్లీ మనమే గెలుస్తాం.. అందులో డౌటే లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. అనేక విజయాలు సాధిస్తూ ఇంత దూరం వచ్చిన ఈ రాష్ట్రాన్ని మనం బ్రహ్మాండంగా ముందుకు తీసుకొని పోవాలని కేసీఆర్ ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుమ్మలూరులో నిర్వహించిన 9వ విడత హరితహారం కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మరింత బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందాం అని కేసీఆర్ పిలుపునిచ్చారు. అన్ని పనులు జరుగుతాయి. ఈ నియోజకవర్గానికి కృష్ణా నీళ్లు వస్తాయి. మహేశ్వరం దాకా మెట్రో రైలు ఆటోమేటిక్‌గా వస్తది. అటు బీహెచ్‌ఈఎల్.. ఇటు ఇక్కడి దాకా వస్తది. మళ్లీ మనమే గెలుస్తం.. అందులో డౌట్ లేదు. బ్రహ్మాండంగా మనమే ఉంటాం కాబట్టి.. ఒక పద్ధతిలో వచ్చే టర్మ్‌లో ఇవన్నీ సాధ్యం చేసుకుందామని మనవి చేస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలను పంచేందుకు ఒక వంద కోట్ల బడ్జెట్ అయినా పెట్టి ఫల వృక్షాలను పంచాలని నిర్ణయించాం అని కేసీఆర్ తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. దివ్యాంగులను మానవత్వంతో ఆదుకుంటున్నాం. వారికి పెన్షన్లు పెంచాం. ప్రతి ఒక్కరికి అవసరమయ్యే పథకాలు పెట్టుకున్నాం. కులానికో, మతానికో, జాతికో సంబంధించి పథకాలను అమలు చేయడం లేదు. ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా అందరినీ ఆదుకుంటున్నాం. తలసరి విద్యుత్ వినియోగంలో, తలసరి ఆదాయంలో, ధాన్యపు రాశులు పండించడంలో అలా అన్నింటిలో నంబర్ వన్‌గా ఉన్నాం అని కేసీఆర్ తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్న పుణ్యాత్ములు కాంగ్రెస్ నేతలే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎండిపోయిన గడ్డకు నాలుగు నీళ్ల చుక్కలు తెచ్చుకుందామంటే కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చి ఆపుతున్నారని కేసీఆర్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుమ్మలూరులో నిర్వహించిన 9వ విడత హరితహారం కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొని మొక్కలు నాటారు. తెలంగాణ కొద్దిగా పచ్చబడింది అని కేసీఆర్ అన్నారు. 8 ఏండ్ల నుంచి పట్టుబట్టి జట్టుకట్టి బీడు వారిపోయినా తెలంగాణను ఒక తొవ్వకు తెచ్చుకుంటున్నాం. వడ్లు పండించడంలో 2014లో మనం 15,16వ స్థానంలో ఉన్నాం. ఇవాళ దేశంలో అతి ఎక్కువ వడ్లు పండించిన రాష్ట్రం తెలంగాణ అని పత్రికల్లో వచ్చింది. ఇలా అనేక రంగాల్లో నంబర్వన్లో ఉన్నాం. ధనం ఎంత ఉన్నా పిల్లలకు బతికే అవకాశం ఉండాలి. మనకు భూమి, నీళ్లు, అడవులు ఉన్నాయి. విస్తృతంగా చెట్లు పెంచితే అపారమైన ఆక్సిజన్ లభిస్తుందని కేసీఆర్ పేర్కొన్నారు. అద్భుతమైన అవకాశం ఉన్న దేశంలో అడవులను నాశనం చేశారు. హరితహారం అనే చెబితే చాలా మందికి అర్థం కాలేదు. హాస్యాస్పదం చేశారు. కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శాసనసభలో జోకులు వేశారు. తుమ్మలూరులో మూడు, నాలుగేండ్ల కింద పెట్టిన చెట్లు పెద్దగా అయ్యాయి. ఈ విధంగా అన్ని ప్రాంతాల్లో పెట్టిన చెట్లతో తెలంగాణలో 7.7 శాతం పచ్చదనం పెరిగింది. అందరి కన్నా ముందుగా మన గ్రామ సర్పంచులను అభినందిస్తున్నాను. నేను చట్టం తెచ్చినప్పుడు వాళ్లకు కోపం వచ్చింది. ఆ చట్టం వల్ల ఇవాళ గ్రామాలు పచ్చగా మారాయి. తెలంగాణలో దారులు అందంగా తయారయ్యాయని కేసీఆర్ తెలిపారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో నీళ్ల కోసం పంచాయతీ ఉందని కేసీఆర్ తెలిపారు. పాలమూరు ఎత్తిపోతల కూడా కాళేశ్వరంతో పాటే పూర్తయ్యేది. కానీ సుప్రీంకోర్టు దాకా వెళ్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ఎండిపోయిన గడ్డకు నాలుగు నీళ్ల చుక్కలు తెచ్చుకుందామంటే కాంగ్రెస్ నాయకులు స్టేలతో ఆపుతున్నారు. భగవంతుడి దయ వల్ల పాలమూరు ప్రాజెక్టు 85 శాతం పూర్తయింది. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, తాండూరు, పరిగి, వికారాబాద్ చేవెళ్ల నియోజకవర్గాలకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాది. హామీ ఇస్తున్నాను.. 100 శాతం ఈ ప్రాంతానికి నీళ్లు తీసుకువస్తాను అని కేసీఆర్ స్పష్టం చేశారు. కృష్ణా నదిలో నీళ్ల కోసం పంచాయతీ ఉందని కేసీఆర్ అన్నారు. గోదావరిలో నీళ్ల పంచాయతీ లేదు. గండిపేట, హిమాయత్ సాగర్ వరకు గోదావరి లింక్ అయిపోతుంది. అక్కడ్నుంచి చిన్న లిఫ్ట్ పెట్టినా కూడా నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఏదో ఒక పద్ధతిలో ఈ ప్రాంతానికి నీళ్లు తెచ్చి ఇస్తాను. చింత చేయాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ ఉద్ఘాటించారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో భయంకరమైన పరిస్థితి ఉండే అని కేసీఆర్ గుర్తు చేశారు. నీళ్లు లేక ఇబ్బంది పడ్డాం. తద్వారా చెట్లను పెంచాలని నిర్ణయించాం. వానలు వాపస్ రావాలె.. కోతులు వాపస్ పోవాలె అని నేనే పాట రాశాను. పచ్చదనం ఉంటేనే వర్షాలు వస్తాయి. చెట్లు నాటడం ఏందని చాలా మంది నవ్వారు. కేసీఆర్ ప్రారంభించిన కార్యక్రమంతో తెలంగాణలో పచ్చదనం పెరిగింది. నాశమైన అడవులను పునరుద్ధరించాలని నిర్ణయించాం. అడవులను పెంపొందించేందుకు హరిత సైనికుల్లాగా ప్రియాంక వర్గీస్, భూపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారు. రిజర్వ్ ఫారెస్టును బ్రహ్మాండంగా పెంచుకున్నాం. గ్రామాల్లో నర్సరీలను పెంచుకోవాలి. హరితహారం కార్యక్రమాన్ని వదిలిపెట్టొద్దు అని సర్పంచ్లను కోరుతున్నాను. బతకడానికి వీలైన పర్యావరణ పరిస్థితులు కల్పించాలి. హరితహారంలో అనేక అద్భుతాలు జరిగాయన్నారు కేసీఆర్. తెలంగాణలో.. ప్రతి గ్రామంలో నర్సరీ, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసుకున్నాం. అర్బన్ పార్కులు కూడా రూపుదిద్దుకున్నాయి. ఈ విజయం మనందరి విజయం. ప్రజలకు అవసరమైన పండ్ల మొక్కలను పంచేందుకు ఒక వంద కోట్ల బడ్జెట్ అయినా పెట్టి పంచాలని నిర్ణయించాం అని కేసీఆర్ తెలిపారు.

### ఎఫ్ఆర్వో శ్రీనివాస్ రావు భార్యకు డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం..

గుత్తికోయల దాడిలో మరణించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు భార్యకు ఉద్యోగాన్ని కల్పించారు. గతేడాది నవంబర్‌లో గుత్తికోయలు శ్రీనివాసరావును అత్యంత దారుణంగా కొట్టి చంపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీనివాస్ రావు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడింది. ఇప్పటికే ఆర్థిక సాయాన్ని అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా శ్రీనివాస్ రావు కుటుం బానికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చింది. ఎఫ్ఆర్వో శ్రీనివాస్ రావు భార్యకు డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం.. ఇస్తూ సీఎం కేసీఆర్ నియామక పత్రం అందజేసారు. మీ మీద దాడులు జరగకుండా ఉండేందుకు పోలీసు స్టేషన్ల మాదిరిగా ఫారెస్టు స్టేషన్లను ఏర్పాటు చేస్తాం. 20 వరకు స్టేషన్లు అవసరం అవుతాయన్నారు. వాటిని వెంటనే మంజూరు చేద్దాం. ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌ను పటిష్టం చేద్దాం అని కేసీఆర్ స్పష్టం చేశారు. పెద్ద దిక్కును కోల్పోయిన తమకు కుటుంబ పెద్దగా, తండ్రిలాగా సీఎం కేసీఆర్ అండగా నిలిచారని శ్రీనివాస్ రావు భార్య భాగ్యలక్ష్మి భావోద్వేగానికి లోనయ్యారు. ఇప్పటికే ఇంటి స్థలం, ఆర్థిక సహాయం చేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

### పైసలు పోయినా ఫర్వాలేదు.. పంటలు కాపాడాలి

తెలంగాణ వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటసాగుకు అంతరాయం లేకుండా సాగునీటి సరఫరా కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను సూచించారు. ఇందుకు ఎంత ఖర్చయినా ఫర్వాలేదన్నారు. 'పైసలు పోయినా ఫర్వాలేదు.. పంటలు కాపాడాలంటూ సీఎం ఆదేశించారు. రుతుపవనాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో రాష్ట్ర రైతాంగానికి వానాకాలం పంట సాగునీటి సరఫరాకు ముందస్తు చర్యల కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదలశాఖ అధికారులతో సీఎం అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి పనుల పురోగతిపై సైతం ఆరా తీశారు.

## మహేశ్వరానికి మెడికల్ కాలేజీ

రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థన మేరకు మెడికల్ కాలేజీని మంజూరు చేస్తున్నట్లు కేసీఆర్ ప్రకటించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుమ్మలూరులో నిర్వహించిన 9వ విడత హరితహారం కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. మహేశ్వరం నియోజకవర్గానికి మెడికల్ కాలేజీని మంజూరు చేస్తున్నామని కేసీఆర్ ప్రకటించారు. బిహెచ్ఇఎల్ నుంచి మహేశ్వరం వరకు మెట్రో తెచ్చేందుకు కృషి చేస్తానని వివరణ ఇచ్చారు. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో మనమే తొలి స్థానంలో ఉన్నామన్నారు. తుమ్మలూరులో ఒక సబ్ స్టేషన్‌ను మంజూరు చేస్తున్నాం. వీలైనంత తొందరగా ఈ పనులు పూర్తి చేస్తాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు మెట్రో వస్తుంది.. మీ వరకు కూడా తెస్తాం. బీహెచ్ఈఎల్ నుంచి కందుకూరు వరకు మెట్రో తెచ్చేందుకు ప్రయత్నం చేస్తాను అని కేసీఆర్ ప్రకటించారు.

## ఉద్యోగులకు శుభవార్త..

ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం సోమవారం శుభవార్త చెప్పింది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 2.73శాతం డీఏను పెంచింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ నెల నుంచి డీఏను పెంచింది. పెంచిన డీఏ 2022 జనవరి నుంచి అమలుకానున్నది. పెన్షనర్లు, ఉద్యోగుల మూలవేతనంలో రూ.2.73శాతం డీఏ పెరుగనున్నది. దీంతో 7.28లక్షల మంది ఉద్యోగులు, పెన్షన్లకు లబ్ధి కలుగనున్నది. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డీఏ మంజూరు చేసినట్లు ఆర్థికశాఖ మంత్రి హరీశ్రావు తెలిపారు. 7.28లక్షల మంది పెన్షనర్లు, ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. డీఏ పెంపుతో ప్రభుత్వంపై ఏడాదికి రూ.974.16కోట్ల అదనపు భారం పడుతుందని, నెలకు రూ.81.18కోట్ల భారం పడుతుందని వివరించారు. పెంచిన డీఏ ప్రకారం.. రూ.1380.09 కోట్ల ఎరియర్స్ చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## 26 నుంచి రైతుబంధు నిధులు విడుదల

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త వినిపించింది. ఈ నెల 26 నుంచి రైతు బంధు నిధులు విడుదల చేయాలని సర్కార్ నిర్ణయించింది. వానాకాలం పంట పెట్టుబడి కింద రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకు కూడా రైతుబంధు సాయం అందించాలని అధికారులను ఆదేశించారు కేసీఆర్. ప్రభుత్వ ప్రకటనతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# దొరల ప్రభుత్వం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు పోయారు కానీ కాంగ్రెస్ పార్టీని ఏమి చేయలేకపోయారని దుయ్యబ ట్టారు. మరోవైపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు నిలిపివేస్తామని బీఆర్ఎ స్ దుష్ప్రచారం చేస్తుందని భట్టి అన్నారు. అంతేకాకుండా ధరణి పోర్టల్‌లో రైతు అనుకూల సమూలమార్పులు చేస్తామని తెలిపారు. నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ కంచు కోట ఆ కంచుకోటను ఎవరూ బద్దలు కొట్టలేరని భట్టి గాండ్రించారు. నకిరేకల్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఎమ్మెల్యేను ప్రలోభాలకు గురిచేసి బీఆర్ఎస్ పార్టీలో చేర్చుకున్నారని.. పార్టీ మారాలనుకుంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లోకి వెళ్లాలని భట్టి పేర్కొన్నారు. ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం అంటే తమకు ఓట్లేసిన ఓటర్లను అవమానించడమే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రె స్ 24 లక్షల బడుగు బలహీన, దళిత వర్గాలకు భూమిని పంచితే.. ఆ భూమిని ధరణి పేరుతో లాక్కోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధమైందని భట్టి విక్రమార్క తెలిపారు. తాటికల్ గ్రామంలో ప్రజలనుదేశించి ప్రసంగించారు. ప్రజల సంపదను దోపిడీ చేస్తున్నారు బీఆర్ఎస్ పాలకులని భట్టి విమర్శించారు. దొరల ప్రభుత్వం వద్దు ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని ఆయన వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజలను తాకట్టు పెట్టి ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళ తీయించారు కేసీఆర్ అని ఆయన అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్నా ప్రజల ఆకాం క్షలను నెరవేర్చకుండా దగా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన ధ్వజమెత్తారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల ఆశయాలను వారి తల్లిదండ్రులు ఆశలను నిరాశ పరిచింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. కేసీఆర్ దొర చేస్తున్న దోపిడి వల్ల సాధిం చుకున్న తెలంగాణ లక్ష్యాలు నెరవేరడం లేదని, ఇందిరమ్మ రాజ్యం వస్తే తప్ప ప్రజల సంపద ప్రజలకు పంచబడదని భట్టి విక్రమార్క మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయ లు ఇస్తామని భట్టి హామీ ఇచ్చారు. రేషన్ కార్డు కలిగి ఉన్న లబ్ధిదారులందరికీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ అమలు చేస్తామని భట్టి వాగ్దానం చేశారు. కూలీలకు ఏడాదికి 12వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేస్తామని, ఎల్కేజీ నుంచి పీజీ వరకు నిర్బంధ విద్యను ఇంగ్లీష్ మీడియం లో అందిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని రెండు లక్షల నుంచి 5 లక్షల రూపాయలకు పెంచి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హరితోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇలా ప్రపంచంలో అన్ని వసతులతో అభివృద్ధి చెందే అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటని చెప్పారు. రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం వృద్ధి చెందిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన హరితహారంతోనే ఇది సాధ్యమైందన్నారు. సీఎం కేసీఆర్ వంటి నిజమైన పర్యావరణవేత్త సమగ్ర, స్థిరమైన అభివృద్ధి గురించి ఆలోచిస్తామరని వెల్లడించారు. ప్రతి ప్రభుత్వం ఏం చేయాలో ప్రపంచానికి తెలంగాణ సగర్వంగా చాటిచెప్పిందని తెలిపారు. తెలంగాణ ఆచరిస్తుంది, దేశం అనుసరిస్తుందని ట్వీట్ చేశారు. హరితహారంలో భాగంగా రాష్ట్రంలో 14,864 నర్సరీలను, 19,472 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటుచేశామన్నారు. మొత్తం 13.44 లక్షల ఎకరాల్లో అడవులను పునరుద్ధరించామని, ఇప్పటివరకు 273 కోట్ల మొక్కలను నాటామన్నారు. ఇందులో భాగంగా రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్ భగాయత్‌లోనిహెచ్ఎండీఏ లేఔట్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, పార్టీ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా మొక్కలు నాటిన ప్రతిఒక్కరిని ఎంపీ సంతోష్ అభినందించారు. హరితహారం కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. తొమ్మిదేండ్లలో హరితహారం, గ్రీన్ ఇండియా చాలెంజ్ ద్వారా ప్రజల్లో పచ్చదనంపై చైతన్యం తీసుకొచ్చామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో ఎంతో పచ్చదనం పెరిందని వెల్లడించారు.

## దశాబ్ది ఉత్సవాల్లో నేడు విద్యా దినోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహిస్తారు. ఈకార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయం, అన్ని గురుకుల పాఠశాలలు, వైద్య, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ, ఫారెస్ట్, అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ, ఫిషరీస్ తదితర అన్ని విద్యాసంస్థల్లో విద్యాదినోత్సవం వేడుకలు జరుగనున్నాయి. గత తొమ్మిదేళ్లలో విద్యారంగంలో రాష్ట్రం సాధించిన విజయాలను తెలియజేయ నున్నారు. మన ఊరు మనబడిలో భాగంగా పలు పాఠశాలలను అభివృద్ధి చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వాటికి ప్రారంభోత్సవం చేయనున్నారు. దాంతో పాటు 10వేల గ్రంథాలయాలు, 1600 డిజిటల్ క్లాస్ రూమ్స్‌ను ప్రారంభించనున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మామిడితోరణాలు, పూలతో అందంగా అలంకరించి విజయోత్సవాలను ఘనంగా జరుపనున్నారు. నిర్వహిస్తారు. విద్యారంగంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మన ఊరు ? మన బడి కార్యక్రమం'తో పాటు 1001 గురుకులాలు, హార్టీకల్చర్, ఫారెస్ట్, మహిళ, హెల్త్ యూనివర్సిటీ, జిల్లాకో మెడికల్ కాలేజీకి, నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు, జూనియర్ డిగ్రీ కాలేజీల (రెసిడెన్షియల్ సహా)పై వివరించను న్నారు. పాఠశాలల్లో యూనిఫారాలు, ట్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్‌ల ప్రారంభోత్సవం, అనుబంధ పోషకాహారం కార్యక్రమాలు ఉంటాయి. రాష్ట్రంలోని డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో, సాంస్కృతిక కార్యక్రమాలు, బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బందికి సన్మానించనున్నారు. ఇదిలావుంటే ఈ నెల 22న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పటాన్‌చెరు నియోజక వర్గంలో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. పటాన్‌చెరులో ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఆ తర్వాత బహిరంగ సభలో పాల్గొని ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

## ఎమ్మెల్యే నరేందర్ 24 గంటల లోపు బహిరంగ క్షమాపణ చెప్పాలి




హనుమకొండ, జూన్ 19, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన అన్ని జర్నలిస్ట్ యూనియన్ బాధ్యులతో సోమవారం రోజున సమావేశం నిర్వహించడం జరిగింది. ఐజేయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, ఆర్టీవీ స్టాఫ్ రిపోర్టర్ గుంటి విద్యాసాగర్ సెల్ ఫోన్ ను గుంజుకుని, ధ్వంసం చేసి, దాదాపు గంట సేపు నిర్బంధించి, బెదిరింపులకు పాల్పడ్డ వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి, సీనియర్ జర్నలిస్టు పట్ల ఎంఎల్ఏ నరేందర్ వ్యవహరించిన తీరు, తూర్పు నియోజకవర్గంలో గత రెండు రోజులుగా జరిగిన జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ కు వివరించామని తక్షణమే క్షమాపణ చెప్పకుంటే తదుపరి కార్యాచరణ రూపొందించాలని అన్ని యూనియన్‌ల నేతలు ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఐజేయు యూనియన్ నాయకులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యదర్శి, దాసరి కష్ణారెడ్డి, ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్, మనం బ్యూరో చీఫ్ ఎం రజినీకాంత్, గడ్డం కేశవ మూర్తి, కొండం రవీందర్ రెడ్డి, సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, కె. కుమారస్వామి, బిఆర్ లెనిన్, ఎం సుధాకర్, బి ఆమర్, ఎన్ ప్రభాకర్, ఎన్ బుచ్చిరెడ్డి, టివి రాజు గౌడ్, ఎం అరుణ్‌కుమార్, ఆర్‌వి ప్రసాద్, నార్లగిరి యాదగిరి, దయాసాగర్, నల్లాల బుచ్చిరెడ్డి జాతీయ కౌన్సిల్ సభ్యులు, టియుడబ్ల్యూజెఐజేయు గడ్డం రాజిరెడ్డి, అధ్యక్షులు, తోట సుధాకర్, ప్రధాన కార్యదర్శి, హన్మకొండ జిల్లా, శ్రీరాం రాంచందర్, అధ్యక్షులు, మట్ట దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి, పలువురు జర్నలిస్టులు హెచ్చరించారు.

## శాయంపేటలో కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



శాయంపేట, జూన్ 19, మనం న్యూస్ : కాంగ్రెస్ యువరాజు రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం శాయంపేట మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాగా, ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యుడు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు హాజరై కేకు కట్ చేసి వద్దులకు, మహిళలకు వారి చేతుల మీదుగా పండ్లను పంచారు అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జూడో యాత్ర దేశ ప్రజలకు భరోసాగా నిలిచిందని నేడు ప్రజలు రాహుల్ గాంధీ వైపు చూస్తున్నారని రాహుల్ గాంధీతోనే ఈ దేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్న నమ్మకంతో ఉన్నారని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, ముఖ్య నాయకులు మారపెల్లి బుజ్జన్న, దుబాసి కష్ణమూర్తి, కుక్కల భిక్షపతి, మారపెల్లి కట్టయ్య, రజినీకాంత్, సాంబయ్య, సతీష్, విష్ణు, మల్లిఖార్జున్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే రాజయ్యకు వినతి



ధర్మసాగర్, జూన్ 19, మనం న్యూస్ : మండలంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం ధర్మసాగర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కలిసి వర్కింగ్ జర్నలిస్టులు వినతి పత్రం అందించారు. ఎన్నో ఏండ్లుగా ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నామని ఎమ్మెల్యే రాజయ్యకు తెలిపారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజయ్య త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను అందించేలా కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు

# తొగుట మండలంలో సంపద వనం ఏర్పాటు

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చంద్రమోహన్‌రెడ్డి



తొగుట, జూన్ 19 మనం న్యూస్: గ్రామపంచాయతీలకు వన సంపదగా ఉపయోగపడే విధంగా తొగుట మండలంలో వన సంపదను ఏర్పాటు చేస్తామని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తొగుట మండలంలోని వేములఘాట్ గ్రామ శివారులోని మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్ట ఆవరణలో వంద మొక్కలు సోమవారం డిఆర్‌డిఓ చంద్రమోహన్‌రెడ్డి నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములఘాట్ శివారులో పది ఎకరాల స్థలంలో దాదాపు 6500 మొక్కలు వర్షాలు కురిసిన తర్వాత నాటడం జరుగుతుందన్నారు. వీటిని గ్రామ పంచాయతీలకు సంపద వనంగా ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటిన వెంటనే చుట్టూ ముళ్ల కంచెలు ఏర్పాటు చేసి పాడవకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంపద వనాల్లో భాగంగా జిల్లాలో రెండు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా తొగుట మండలంలో 10 ఎకరాల్లో సంపదన వనం నిర్మించడం జరుగుతుందన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధికారులతో మొక్కలు నాటించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు,



పంచాయతీ ఏఈ రామకృష్ణారెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ మహేందర్‌రెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మహేంశ్వరి, ఎన్ఆర్ఈజిఎస్‌టిఏలు శ్రీనివాస్, రమేష్, సంతోష్, ఎఫ్ఏ కవిత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా హరిత దినోత్సవం



- మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు

సిద్దిపేట అర్బన్, జూన్ 19 మనం న్యూస్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి, పొన్నాల, మిట్టపల్లి, ఎలుపల్లి, నాంచార్‌పల్లి, తడకపల్లి గ్రామాల్లో సోమవారం హరిత దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపిడిఓ శ్రీనివాస్ రావు, వైస్ ఎంపిపి ఎల్లం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తొమ్మిదేళ్లలో లక్షల సంఖ్యలో మొక్కలు నాటి హరిత పర్యావరణాన్ని సాధించుకున్నామన్నారు. రోడ్డుకు ఇరువైపులా పచ్చని తోరణాల మాదిరిగా చెట్లు దర్శనం ఇవ్వడం తెలంగాణ ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు రవిందర్ గౌడ్, జయశ్రీ రమేష్, తన్నీరు రేణుక శ్రీనివాస్, అంబటి మంగ భాస్కర్, కొన్నెకల్పన నర్సింలు, ఎంపిటిసిలు బోనాల రంగం, నాగుల స్రవంతి, ప్రశాంత్, మమతా యాదగిరి, పంచాయతీ కార్యదర్శులు బాబు , రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య

తొగుట, జూన్ 19 మనం న్యూస్: రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఏఎంసి చైర్మన్ దోమల కొమురయ్య తెలిపారు. తొగుట వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ పాలకవర్గంతో కలిసి సోమవారం చైర్మన్ దోమల కొమురయ్య మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతుల కోసం రైతు బంధు, రైతుబీమా వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 15 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని 3710 మంది రైతుల వద్ద నుండి సేకరించడం జరిగిందన్నారు. దాదాపు



రూ. 30 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని, చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేసి నగదును రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. నగదు రావడం లేదని కొందరు వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని, రైతులెవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్ల కోసం భారీగా దరఖాస్తులు

- ప్రభుత్వ సాయం అందుతుందో లేదోనని పలువురి అసహనం



కొండపాక, జూన్ 19 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం బిసి కులాలకు చెందిన వారు కులవృత్తులు నిర్వహించే వారికి పనిముట్ల కోసం లక్ష రూపాయలు సహాయం అందిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. అందుకు దరఖాస్తు రేపటితో ముగియనుండగా దరఖాస్తు చేసుకోవడానికి కుల సర్టిఫికేట్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి కుప్పలు తిప్పలుగా దరఖాస్తులు వచ్చి చేరాయి. తహసీల్దార్ కార్యాలయంలో ఇంటర్‌నెట్ మొరాయించడంతో సర్టిఫికేట్ల పంపిణీలో జాప్యం జరుగుతుంది. తహసీల్దార్ కార్యాలయం చుట్టూ గత వారం రోజుల నుండి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తిరుగుతున్నప్పటికీ సర్టిఫికేట్‌లు అందించడం లేదని పలువురు వాపోయారు. ప్రభుత్వం అందించే సహాయం దేవుడెరుగు సర్టిఫికేట్ల కోసం వేలు ఖర్చు పెట్టాల్సి వస్తుందని, పనులు విడిచిపెట్టుకొని డబ్బులు వెచ్చించి మీసేవ, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని పలువురు వాపోయారు.

## కుల వృత్తుల పథకంలో మున్నూరు కాపులను చేర్చుకోవాలి

- మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్

నల్లబెల్లి, జూన్ 19, మనం న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుల వత్తుల పథకంలో భాగంగా మున్నూరు కాపులను చేర్చి వ్యవసాయ పనిముట్ల కింద ప్రభుత్వం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించాలని ప్రభుత్వం దష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లాలని నల్లబెల్లి తహశిల్దార్ మంజులకు కు మున్నూరు కాపు సంఘం బాద్యులు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కస్తూరి రవీందర్ మాట్లాడుతూ 15 ఉపకులాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా కులవత్తుల కింద లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మున్నూరు కాపులకు తెలంగాణ ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకం తీసుకురాలేదు. వ్యవసాయమే జీవనాధారంగా మున్నూరు కాపులు బ్రతుకును వెల్లదీస్తున్నారని, అకాల వర్షాలకు పెట్టుబడిరాక అప్పుల ఊబిలో కూరుకుపోయామన్నారు. జనాభాపరంగా మున్నూరు కాపు కులమే అత్యధికంగా ఉంది కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ మున్నూరు కాపులకు వ్యవసాయ పనిముట్లు కొనుక్కునుటకు కులవత్తులకు ఇచ్చినట్టే లక్ష రూపాయల పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల మున్నూరు



కాపు సంఘం అధ్యక్షులు కస్తూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి కొలగాని రామారావు, జిల్లా కమిటీ సభ్యులు ఆకుల మధు, మండల కోఆర్డినేటర్, రైతు సంఘం అధ్యక్షులు మేడిపల్లి సుధాకర్, నందిగామ గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు జంగిలి విజేందర్, రుద్రగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు అయితం నాగరాజు, గౌరవ అధ్యక్షులు ఆకుల సాంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయండి



సిద్దిపేట అర్బన్, జూన్ 19 మనం న్యూస్ : ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సాధనకై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్ర బస్సుజాతరను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండ్లులేని పేదలకు పది లక్షలు మంజూరు చేయాలని, అర్హులైన వారికి డబుల్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదవారికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు నిర్మాణం చేసుకున్న పేదవారికి 150 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలన్నారు. ఈసమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సింగిరెడ్డి నవీన, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## నవ వసంతాల హరితోత్సవం



చిన్నకోడూరు, జూన్ 19 మనం న్యూస్: ఆకుపచ్చ తెలంగాణను నిర్మించడమే లక్ష్యంగా కేసీఆర్ చేపట్టిన హరితహార కార్యక్రమం ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రయత్నమని ఎంపి మాణిక్యరెడ్డి అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఆవరణలో చేపట్టారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు. తెలంగాణ నేడు అన్నింటా దేశానికి ఆదర్శంగా నిలిచిందని, హరితహారంలో కూడా ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసి పానుగంటి శారద రమేష్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ సోమిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ సిమెంట్స్‌లో హరితహార కార్యక్రమం



పాలకీడు, జూన్ 19, మనం న్యూస్: మండల కేంద్రంలోని డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ కర్మాగారంలో సోమవారం పరిశ్రమ శాఖ జి ల్లా ఆదేశాల మేరకు మండ ల పరిధిలోని రావిపహడ్ గ్రామం రోడ్డులో హరితహార కార్యక్రమం చేపట్టి 250మొ క్క లను నాటారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ వైస్‌చైర్మన్ యన్. శ్రీని వాస్‌రాజు, సీజిఎం. నాగ మల్లేశ్వర్‌రావు, మైనస్ జీఎం. కళ్యాణ చక్రవర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపా డుకోవాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పిఎస్ రావు, మస్తాన్, నర్సింహరెడ్డి, ప్రవీణ్ కుమార్, కేవిఎల్. నర్సింహారావు, తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ జన్మనిచ్చిన

# బస్టాండ్, బస్ డిపో నిర్మాణం ఏమైంది?

- కాజీపేట పట్టణ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- కాజీపేటలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏమైంది
- బోడగుట్ట ప్రజల చిరకాల కోరిక ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఎప్పుడు..?
- మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన చేయించిన కాజీపేట డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏమైనాయి....?
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి....



కాజీపేట, జూన్ 19, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి దాస్యం వినయ భాస్కర్ నాలుగు పర్యాయాలు శాసనసభ్యునిగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వంలో చీఫ్ విప్ గా ఉంటూ కాజీపేట పట్టణ అభివృద్ధిని విస్మరించాడని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, తను ఉద్యమ నాయకునిగా చెప్పుకుంటూ, తమ కుటుంబానికి రాజకీయ జన్మనిచ్చినదని ఎన్నోసార్లు చెప్పుకున్న కాజీపేట బస్టాండ్, బస్ డిపో నిర్మాణం కావాలని నాడు ఉద్యమం చేసి నేటి వరకు ఆ ఊసే లేదని కాజీపేట ప్రజలకు ఏం జవాబు చెబుతారో తెలియపరచాలని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ వినయ్ భాస్కర్ ను ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివద్ధి నేటికీ కనబడుతుందని టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్లు దాటినా కాజీపేట అభివద్ధి ఏం సాధించారో తెలియపరచాలని డిమాండ్ చేశారు. కాజీపేట అభివద్ధిపై ఎమ్మెల్యేకు ఎంత చిత్తశుద్ధి ఉందో కాజీపేట నుండి సోమిడికి పోయే రోడ్డున చూస్తే అర్థమవుతుందని అన్నారు. కాజీపేట మున్సిపల్ స్థలంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నెలకొల్పుతానని నాడు వైద్య మంత్రిని తీసుకొచ్చి నేటి వరకు ఆసుపత్రి ఊసే లేదని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పై కాజీపేట ప్రజలకు ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ జవాబు చెప్పాలని డిమా ండ్ చేశారు. వరంగల్ నగర కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా రెండేళ్ల క్రితం కాజీపేట బాపూజీ నగర్ కడిపికొండ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో కాజీపేట ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన శిలాఫలకం వేశారని ఆ శిలాఫలకం ఏమైందని నేటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ విషయం ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మర్చిపోయాడా ప్రజలకు తెలియపరచాలని డిమాండ్ చేశారు. బోడగుట్ట ప్రజల చిరకాల కోరిక ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎన్నో వాగ్దానాలు చేసిన ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కాజీపేట బోడగుట్ట ప్రజల కు జవాబు చెప్పాలని ప్రశ్నించారు. కాజీపేట రైల్వే పరిశ్రమలపై, రైల్వే డివిజన్ కేంద్రం పై ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ వైఖరి పూర్తిగా రైల్వే కార్మికులకు, స్థానిక ప్రజలకు అవగతమైందని కాజీపేట పట్టణం త్రినగ రంలో ప్రత్యేక నగరంగా ఉండి హైదరాబాద్ హనుమకొండ జాతీయ రహదారి, రైల్వే మార్గానికి జంక్షన్ గా ముఖద్వారంగా ఉన్న కాజీపేట పట్టణం పై ఓట్లు వేయించుకోవడంలో ఉన్న శ్రద్ధ ఈ ప్రాంత అభివద్ధిపై దాస్యం వినయ్ భాస్కర్ కు చిత్తశుద్ధి లేదని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ కాజీపేట ప్రజల ఓట్లతోనే ప్రతిసారి ఎమ్మెల్యేగా గెలుస్తున్నారని, వినయ్ భాస్కర్ ను నాలుగుసార్లు, ఒకసారి వారి అన్నయ్య స్వర్గీయ ప్రణయ భాస్కర్ ని గెలిపిస్తే కాజీపేట అభివద్ధి ఎంత చేశారో ప్రజలు గమనించారని, ఈసారి తగిన గుణపాఠం చెప్పేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వినయ్ భాస్కర్ ఎమ్మెల్యేగా గెలిచి న నాటి నుండి నగరంలో భూ కబ్జాలు, బెల్ట్ షాపులు, గుట్కా గంజాయి మయమైందని అభివద్ధి మాత్రం శూన్య మేనని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అంకుష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాగపురి లలిత ఉపేందర్, నాగపురి లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





హనుమకొండ, జూన్ 19, మనం న్యూస్ : ఏఐసిసి ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి కేక్ క్యాట్ చేసి అందరికీ తినిపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ సమైక్యత కోసం అసువులు బాసిన నానమ్మ ఇందిరాగాంధీ, నాన్న రాజీవ్ గాంధీ అడుగు జాడల్లో నడిచే సంకల్పం కలిగిన నేత రాహుల్, దేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడు కానీ ఆ నానమ్మ నుండి వచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు దేశం కోసం తన తండ్రిని త్యాగం చేసాడు కానీ తన తండ్రి చూపించిన ముందుచూపుని కాదు పుట్టుకతోనే నాయకత్వ లక్షణాలను కలిగిన ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ లకి పూర్వ వైభవం తెచ్చాడు యువనాయకుడు రాహుల్, విజయాలువస్తే మావి, అపజయాలు వస్తే పార్టీవి అని విమర్శించే నాయకులున్న ఈ రోజుల్లో గొప్ప నాయకత్వ లక్షణాలున్నోడు రాహుల్, భారత్ లో కోవిడ్-19 ప్రభావాన్ని ముందే పసిగట్టి రానున్న ఆపదని గురించి, జరగబోయే నష్టం గురించి జనవరిలోనే ప్రధాని మోదీని హెచ్చరించిన ముందుచూపు కలిగిన నేత రాహుల్, దేశ యువతకు రాహుల్ గాంధీ ఒక ప్రేరణ, రెండు సార్లు ప్రధానమంత్రిగా చేసే అవకాశం వచ్చినా కూడా తిరస్కరించిన వ్యక్తి సోనియా గాంధీ. అలాంటి కుటుంబ నుండి వచ్చిన గొప్ప వ్యక్తి రాహుల్ గాంధీ. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అని పదవులను పక్కన పెట్టి పేద ప్రజల కోసం నిరంతరం పని చేస్తు దేశ ప్రజల కోసం పని చేస్తున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ. అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడు కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వదులుకోలేదు రాజుగా పుట్టి కూడా, తన వారసత్వాన్ని త్యాగం చేసి, ప్రజల్లో ఒకడిగా ప్రజల కోసం బతుకుతున్న ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో హన్మకొండ జోడో యాత్రకు శ్రీకారం చుట్టాం. దేశ రాజకీయాల్లో సమూలమార్పులు తెచ్చేలా రాహుల్ గాంధీ సారథ్యంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేసి కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, అవనీతిని ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది. ఈ భారత్ జోడో యాత్రతో ప్రజల నుండి రాహుల్ గాంధీకి వస్తున్న ఆదరణ బిజెపి నాయకులకు కంటగింపు అయిందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాని యావత్తు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

## మల్హర్‌లో ఘనంగా హరితోత్సవం

- ఉత్సాహంగా మొక్కలు నాటిన అధికారులు, సర్పంచులు





మల్హర్, జూన్ 19, మనం న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాడు మండల అధికారులు, సర్పంచులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో ఉత్సాహంగా హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ గ్రామాన చెట్ల యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను బ్యానర్ల ద్వారా తెలుపుతూ ర్యాలీలు నిర్వహించి సర్పంచులు, అధికారులు, కార్యదర్శులు మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పరువురు వక్తలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయం ద్వారా పంపిణీ చేసిన మొక్కలను గ్రామస్తులు ఇంటి ఆవరణలో నాటి వాటిని కంటికి రెప్పలా కాపాడుకొని మహా వక్షాలుగా తయారుచేసి పుడమి తల్లిని రక్షించుకోవాలని తెలిపారు. ప్రపం చంలో ఇప్పటికే వక్ష సంపద భారీగా తరిగిపోయిన ఫలితంగా విపరీతమైన ఉష్ణోగ్రతలు పెరిగి అనేక అనర్థాలు జరుగుతున్నాయని తెలిపారు. పిల్లల బర్త్ డే లు, మ్యారేజ్ డే ల సందర్భంగా జీవితాంతం గుర్తిండిపోయేలా ప్రతి సంవత్సరం ఇంటి ఆవరణలో ఒక మొక్క నాటాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరిత హారం ద్వారా సత్ఫలితాలు ఇచ్చి ఇప్పటికే కొంత వక్ష సంపద పెరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో విరివిగా మొక్కలను నాటి వాటిని మహా వక్షాలుగా మార్చినప్పుడే మన ముందు తరాలు సురక్షితంగా, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడానికి తగిన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నర్సరీలలో పనిచేస్తున్న వాచర్లను సర్పంచులు, కార్యదర్శులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతిని దులు, మండల అధికారులు, సర్పంచులు, కార్యదర్శులు, గ్రామపం చాయతీ సిబ్బంది, వాచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దళిత రిటైర్డ్ ఎంపీడీవో హత్యను సమగ్రంగా దర్యాప్తు చేయాలి

- ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి



బచ్చన్నపేట, జూన్ 19, మనం న్యూస్ : దళిత రిటైర్డ్ ఎంపీడీవో హత్య ను సమగ్రంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది.సోమవారం నిర్వహించిన ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని రోజుల కింద కిడ్నాప్ అయి హత్య గావించబడ్డ దళిత రిటైర్డ్ ఎంపీడీవో రామకష్ణ మతి అత్యంత బాధాకరం అని వాళ్ళ కుటుంబానికి ఎమ్మార్పీ ఎస్ఎంఎస్పీ ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందన్నారు. దళితుల పై హత్యలను ఆగడాలను దాడులను అరికట్టే దగ్గర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని వారు అన్నారు. కేసు దర్యాప్తు విషయంలో పోలీసులు సమగ్రంగా విచారణ చేసి హత్యలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిని శిక్షించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు దళితులపై దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి అని ఈ మతికి కారకులైన ప్రతి ఒక్కరిని శిక్షించే విధంగా పోలీసుల ముమ్మర దర్యాప్తు ఉండాలని మేము డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. దర్యాప్తులో ఇతర కోణాలను కూడా అన్వేషించి ఎంతమంది ఉన్నారో వారందరికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేశారు. కుటుంబానికి భరోసా ఇచ్చే విదంగా చర్యలు చేపట్టాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిందితులకు కఠిన శిక్ష పడే విదంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల కో ఇన్చార్జి అల్వాల రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు అల్వాల అనిల్ మాదిగ, భావండ్ల పెల్లి శ్రీకాంత్ మాదిగ, బవాండ్లపల్లి తరుణ్ మాదిగ, అల్వాల మహేష్ మాదిగ, యాదగిరి, ఎల్లయ్య, సురేష్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామ జంక్షన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



వరంగల్ టౌన్, జూన్ 19, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వెంకట్రామ జంక్షన్ లో ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కొండా దంపతుల ఆదేశాల మేరకు పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు నల్గొండ రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, దాసరి రాజేష్, జన్ను భాస్కర్, బెడద వీరన్న, కుసుమ సతీష్, బొట్ల ప్రసాద్, చిట్టిమల్ల శ్రీనివాస్, బత్తుల వినోద్, బోట్ల సదానం దం, ముద్దసాని శ్రీనివాస్, ఎండి ఖలీల్, కొండమీది సదానం దం, జన్ను అరవింద్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు గిరి పుష్ప,నయీమా జహీరా, ఇనుముల విజయ, తదితరులు భారీ సంఖ్యలో జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట, జూన్ 19, మనం న్యూస్ : సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బావి భారత ప్రధాని రాహుల్ గాంధి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అపార్టి నాయకులు. మండల కేంద్రంలోని అతిధి గహంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిసాన్ స్టేట్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మా చారి, మాట్లాడుతూ మా అందరి అభిమాన నాయకుడు రాహుల్ గాంధీ దేశంలో అందరూ సమానమే కుల మతాలు రొచ్చులో దేశం మునిగిపోయిందని, ధనిక పేద అనే బేధాల తోటి ఇవ్వాళ బీజేపీ తీరు నడుస్తా ఉంటే దేశ సమగ్రత కోసం దేశం అంత ఒక్కటే అనే విధానాన్నీ ముందుకు తీసుకెళ్తున్నాడన్నారు. ఆది శంకరాచార్యులు తర్వాత కన్యాకుమారి నుండి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన గొప్ప ధీరుడు మా రాహుల్ గాంధీ అని అన్నారు. మళ్ళీ వచ్చే పుట్టిన రోజు ఆయనను ప్రధాన మంత్రి గా చూడలనుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసి సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ నర్మెట్ట అంజి గౌడ్, నియోజకవర్గ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ జంగిటీ నరేష్, మండల ఉపాధ్యాక్షులు గార్లపాటి మహిపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బంధారం రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు బొమ్మెర్ల వేణు వందన, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్వాల రమేష్, ఇదుల కంటి వెంకట్ రెడ్డి, తమ్మడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సానిక రాజు, పయ్యావుల రాజు, వడ్డేపల్లి వెంకట్ రెడ్డి, సందేలా రాము, కురకుల రవి, ఎండి యాకుబ్ పాషా, అరె మోహన్ గౌడ్, ఎండి యూసుబ్, సుధాకర్, అబ్బులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



హసన్‌పర్తి, జూన్ 19, మనం న్యూస్ : కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ గ్రామ అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ అయిన సౌరం సుధాకర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి హాజరు కాగా కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తల ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జోరుక పూల కుమార్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌరం చరణ్ తేజ, గ్రామ యూత్ అధ్యక్షులు నితిన్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ రెడ్డి, మహేందర్ గౌడ్, తిరుపతి గౌడ్, సుభాష్ గౌడ్, ఇల్లందుల మహేందర్, కుమార్ గౌడ్, హరీష్, స్వామి, సౌరం బాబు, దేవేందర్ గౌడ్, నవీన్, రవి, సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెక్కొండలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నెక్కొండ, జూన్ 19, మనం న్యూస్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కషి చేసిందని స్వతంత్ర ఉద్యమంలో కఠిన కారాగారా శిక్ష అనుభవించిన స్వతంత్ర సమరయోధుడు మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ అని అన్నారు. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసి 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కును కల్పించిన రాజీవ్ గాంధీ కుమారుడిగా రాహుల్ గాంధీని ప్రజలు ఆదరించాలన్నారు. దేశ ఐక్యత కోసం తన ప్రాణాలను ప్రాణంగా పెట్టి రాహుల్ గాంధీ జోడో యాత్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కషి చేసి పార్టీ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు సుధాకర్ రెడ్డి, సాయికష్ణ, చెన్నకేశవులు, రవి, శ్రవణ్, రాజు, భానుప్రకాష్, వెంకన్న, కిష్టయ్య, కొమురయ్య, యాదగిరి, సుధాకర్, ప్రభాకర్, సుబ్బారెడ్డి, మధుకర్ రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ అగ్రపథం

## గ్రామీణ విద్యార్థులకు పైలెట్ రోహిత్ రెడ్డి చేయూత

- ఐదు లక్షల బస్సు పాస్ సర్వీస్ ఛార్జ్ చెల్లింపుకు నిర్ణయం
- హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



తాండూర్ టౌన్ జూన్ 19( మనం న్యూస్): తాండూర్ నియోజకవర్గ పరిధిలోని మారుమూల గ్రామాల నుండి విద్యను అభ్యసించడానికి పట్టణానికి వచ్చే నిరుపేద విద్యార్థులకు ఆర్టీసీ బస్సు పాస్ చార్జీలను చెల్లించిన పైలెట్ రోహిత్ రెడ్డి తద్వారా పదివేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. సందర్భంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తాండూర్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమం ఇంచార్జ్ జిలాని, మరియు నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్ పాస్టర్లు జారీ చేసేందుకు ఆర్టీసీ ప్రతి విద్యార్థి నుంచి 50 రూపాయల సర్వీస్ ఛార్జ్ రూపంలో వసూలు చేసేది. ఈ మొత్తం విద్యార్థుల తరపున ఆర్టీసీకి చెల్లించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ముందుకు వచ్చాడు. తాండూర్ బస్ డిపో పరిధిలో మొత్తం పదివేల గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతి ఏటా ఉచిత బస్ పాసులను తీసుకుంటున్నారు. వీరు చెల్లించాల్సిన ఐదు లక్షల రూపాయల మొత్తంను విద్యార్థుల తరపున ఈరోజు బస్ డిపో మేనేజర్ మమత కు అందివ్వడం జరిగింది. తద్వారా విద్యార్థులు తల్లిదండ్రులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహాయ సహకారాలకు ధన్యవాదములు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు పరమేష్, బి ఆర్ ఎస్ యువ నాయకులు రజక నరసింహ, టౌన్ ప్రెసిడెంట్, జైంట్ సెక్రటరీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బషీరాబాద్‌లో హరితహారం



బషీరాబాద్ జూన్ 19 మనం న్యూస్: దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు బషీరాబాద్, జీవన్గి, అల్లాపూర్ జలాల్పూర్ ,దామర్ చెడ్, నీళ్లపల్లి, కాశీంపూర్ ,గోట్టిగ, నవల్గా గ్రామ పంచాయతీలో హరిత కార్యక్రమంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల్ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రమేష్ పాల్గొని మొక్కలు నాటారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని అన్నారు గ్రామాలలో పచ్చదనం నింపుకున్న ఆ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేసి హరితహారం తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచి పర్యావరణానికి ఎటువంటి కీడు కలిగించకుండా భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణ అందించడానికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీ కార్యదర్శులు ఆశ వర్కర్లు ఏఎన్ఎం గ్రామ పెద్దలు విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు



యాలాల జూన్ 19 ( మనం న్యూస్): సోమవారం రోజున హైదరాబాద్ కాచిగూడ అభినందన గ్రాండ్ లో జాతీయ బీసీ సంఘం 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నీలం వెంకటేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ ఎంపి ఆర్ కృష్ణయ్య మరియు మాజీ ఎంపీ హనుమంతరావు ఎర్రం సత్యనారాయణ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో యాలాల మండల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారిని ఘనంగా సన్మానించడం జరిగింది యాలాల మండల బీసీ సంఘం నాయకులు హరిప్రసాద్ గౌడ్ శ్రీనివాస్ అభిలాష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

వికారాబాద్, జూన్ 19, మనం ప్రతినిధి: జిల్లాలో రాబోయే ఎన్నికల నిర్వహణ నిమిత్తం ఉపయోగించే ఈవీఎం లు, వివి ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్ల మొదటి స్థాయి తనిఖీని వికారాబాద్‌లో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం పక్కన గల ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఓటింగ్ యంత్రాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు. అదేవిధంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో గల స్ట్రాంగ్ రూము లను, అదేవిధంగా ఎన్నికల ప్రక్రియ నిమిత్తం ఉపయోగించుకునే దిశగా మేరీ నాట్ స్కూల్, శ్రీ అనంతపద్మనాభ కళాశాల భవనాలను, పరిసరాలను అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్డీవో విజయ్ కుమారి, తాసిల్దార్ రవీందర్ రెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు.

- హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



పెద్దేముల్, జూన్ 19(మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ అగ్రపథలో ఉందన్న ఎమ్మెల్యే, పైలట్ రోహిత్ రెడ్డి సోమవారం పెద్దేముల్ మండలంలోని నాగులపల్లి రిజర్వ్ ఫారెస్ట్ లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణకు హరితహరం అనేది ప్రపంచంలోనే ఒక మహోత్తరమైన కార్యక్రమం అన్నారు.నేడు ప్రపంచం లోని అన్ని దేశాలు మన రాష్ట్రం వైపు చూస్తూ తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడుకుంటున్నాయి దీనికి కారణం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప విజన్ వల్లనే ఇంత అభివృద్ధి సాధ్యం అయిందని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు దశాబ్ది ఉత్సవాలను రాష్ట్రం అంతా కూడ ఒక పండుగ వాతావరణంలోజరుపుకుంటున్నారని తెలియజేశారు. అదేవిధంగా హరితహారం ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారు 3 జూలై 2015 న ప్రారంభించారు. భూమిపై పచ్చదనాన్ని పెంచేందుకు చైనా, బ్రెజిల్ తర్వాత జరుగుతున్న మూడవ మానవ మహా ప్రయత్నం తెలంగాణకు హరితహారం తెలంగాణలో పచ్చదనాన్ని 33 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో అమలు చేస్తున్నరు గత పదేళ్ళ లో రూ.10,822.46 కోట్ల వ్యయంతో 273.33 కోట్ల మొక్కలు నాటారు. హరితహారంతో తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం పెరిగినట్లు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా 2021 పేర్కొన్నది. దేశంలోనే తెలంగాణ హరిత నిధిని ఏర్పాటు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఖ్యాతికెక్కింది. 2023 వర్షాకాలంలో 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని చేపట్టనున్నారు ఈ విడతలో 19.29 కోట్ల మొక్కలను నాటాలన్నారు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రముఖ సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీఎస్ఈ) నివేదికలో దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచింది.ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి





వచ్చే వాళ్ల తెలంగాణ పొలిమేరల్లోకి రాగానే వర్ణశోభితమై కనువిందు చేస్తున్న చెట్లను చూసి పులకించి పోతున్నారు, ఇది మనకు గర్వకారణం.రానున్న వర్షాకాలంలో హరితహారం కార్యక్రమంలో 20 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నమన్నారుహరితహారం ఒక పథకం కాదు. ఇదొక పవిత్ర కార్యం. పర్యావరణాన్ని రక్షించేది. ప్రకృతిని కాపాడేది. భవిష్యత్ తరాలకు భద్రత కల్పించేది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటింది. ఇదే స్ఫూర్తితో హరితహారం మరింత విజయవంతం కావాలనీ అన్నారు, ప్రతి ఒక్కరూ కూడ ఈయొక్క గొప్ప కార్యక్రమంలో పాలుపంచుకొని విధిగా అందరూ మొక్కలను నాటాలని సూచించారుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ మట్ట భాగ్యలక్ష్మి. ఎంపిటిసి సురేఖ. తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్, తాండూర్ రూరల్ సిఐ రాంబాబు. తాండూర్ టౌన్ సిఐ రాజేందర్ రెడ్డి.ఎఫ్ఆర్ఓ. శ్యాం సుందర్ రావ్,ఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ చారి.పెద్దేముల్ మండల ఎంపీపీ అనురాధ రమేష్,మండల పార్టీ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, పెద్దెముల్ ఎమ్మార్వో విద్యాసాగర్ రెడ్డి. వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల మనసున్న మహారాజు ఎమ్మెల్యే

- గ్రామీణ విద్యార్థులకు రోహిత్ రెడ్డి చేయూత
- బస్ పాస్ ఛార్జీల కోసం రూ. 5 లక్షల చెల్లింపు
- ఒకేసారి10 వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉచిత బస్ పాస్‌లు



తాండూరు, జూన్ 19 మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గ్రామీణ ప్రాంత విద్యార్థుల పట్ల మనసున్న మహారాజు చాటుకున్నాడు.తాండూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించేందుకు ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లను జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ బస్ పాస్ లను జారీ చేసేందుకు ఆర్టీసీ ప్రతి విద్యార్థి నుంచి రూ.50 సర్వీసు ఛార్జీ రూపంలో వసూలు చేస్తోంది. ఈ మొత్తంను విద్యార్థుల తరపున ఆర్టీసీకి చెల్లించేందుకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముందుకొచ్చారు. తాండూరు బస్ డిపో పరిధిలో మొత్తం 10 వేల మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ప్రతిఏటా ఉచిత బస్ పాస్ లను తీసుకుంటున్నారు. వీరు చెల్లించాల్సిన రూ.5 లక్షల డబ్బును చెల్లించేందుకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం ఈ మొత్తంను తాండూరు డిపో మేనేజర్ సమతకు అందించారు. ఉచిత బస్ పాస్ లు తీసుకునే విద్యార్థుల నుంచి ఎలాంటి సర్వీసు ఛార్జీలను వసూలు చేయవద్దు అని ఆర్టీసీ డిపో మేనేజర్ కు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సూచించారు. ఒకేసారి 10 వేల మంది గ్రామీణ విద్యార్థులకు ప్రయోజనం చేకూరే విధంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడంపై వారి తల్లిదండ్రులు, విద్యావేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ విద్యార్థులు ఉచిత బస్ పాస్ లు పొందడానికి చెల్లించాల్సిన సర్వీసు ఛార్జీని చెల్లించడంతో పాటు బస్ పాస్ లను భద్రంగా ఉంచుకునేందుకు ప్రతి విద్యార్థికి ఒక పర్సును కూడా అందజేయాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నిర్ణయించారు. ఉచిత బస్ పాస్ లు తీసుకునే గ్రామీణ విద్యార్థుల తరపున సర్వీసు ఛార్జీలను చెల్లించిన ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి తాండూరు డిపో మేనేజర్ సమత కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో ఉచిత బస్ పాస్ లను గ్రామీణ విద్యార్థులకు జారీ చేస్తామని ఆమె వెల్లడించారు.

## పర్యావరణ పరిరక్షణతోనే జీవకోటికి సంరక్షణ

- వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూన్ 19 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సోమవారం నాడు ధారూర్ మండల పరిదిలోని కేరెల్లి నుండి వికారాబాద్ మండల పరిధిలోని జైదుపల్లి మార్గంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసి హరిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు పెంచి పర్యావరణానికి ఎటువంటి కీడు కలిగించకుండా భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాతూరు రామ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, ప్రజాప్రతినిధులు,అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ విద్య దినోత్సవం

వికారాబాద్ జూన్ 19, మనం ప్రతినిధి: రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 20న మంగళవారం తెలంగాణ విద్య దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన అధికారులను అభినందించారు. మిగిలిన మూడు రోజుల కార్యక్రమాలను కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిం చారు. మంగళవారం నిర్వహించే విద్యా దినోత్సవాన్ని గ్రామస్థాయి నుండి అన్ని ప్రభుత్వ పాఠశాలను మామిడి తోరణాలు, పూలతో అందంగా అలంకరించుకోవాలన్నారు. ఉదయం 7:30 గంటల నుండి 8:45 వరకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విద్యార్థులు ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించాలన్నారు. ఉదయం 9:30 గంటలకు అన్ని పాఠశాలల్లో పతాకా విష్కరణ కార్యక్రమం నిర్వహించి ప్రజా ప్రతినిధులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో మన ఊరు మన బడి క్రింద పనులు పూర్తి చేసుకున్న 23 పాఠశాలలతో పాటు గ్రంథాలయాలు, డిజిటల్ తరగతులను స్థానిక ప్రజా ప్రతినిధులతో ప్రారంభోత్సవాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, టెస్ట్ బుక్కులు, నోటు పుస్తకాలు, యూనిఫారాలను కూడా పంపిణీ చేయాలన్నారు. నుండి విద్యార్థులకు రాగి జావా అందిం చాలని సూచించారు. కార్యక్రమాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 7:30 గంటలకు ఎన్ టి ఆర్ చౌరస్తా నుండి ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, అలాగే సాయంత్రం 4:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సమావేశం నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్లు , విద్యార్థుల కు ఘనంగా సినిమానుంచాలని అన్నారు. ఈనెల 21 న బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రార్థన మందిరాలను ఎంపిక చేసుకొని ప్రత్యేక భక్తి, హరికథలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. ఈ సమావే శంలో జిల్లా అధికారులతో పాటు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే ఆపరేషన్ వారంలో రెండు సార్లు చేసి డబ్బులు దండుకున్న హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి



- సిఐటియు,కెవిపిఎస్, డిమాండ్

వికారాబాద్ జూన్ 19 మనం న్యూస్:వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ హాస్పిటల్ డాక్టర్ శ్రీకాంత్,స్వప్న రాజశేఖర్ ల వద్దకు నెల రోజుల క్రితం చించల్ పేట గ్రామానికి చెందిన కామెనీ భాను ప్రసాద్,తనకు కడుపునొప్పి ఉన్నదని రాత్రిలో ఆదర్శ హాస్పిటల్ కు పోయిన పాపానికి మే నెల 19న స్కానింగ్ తీసి పెద్దజబ్బు అంటూ ఆపరేషన్ చేసి కుట్లు వేశారు. వారం రోజుల తర్వాత తిరిగి ఆపరేషన్ చేసి రెండోసారి కుట్లు వేశారు. నేటికి నెల రోజులు గడుస్తా ఉన్న.,పేషెంట్ పరిస్థితి విషమంగా ఉందని పేషెంట్లును సక్రమంగా పట్టించుకోవాలని కుటుంబ సభ్యులు అడిగిన పాపానికి కుటుంబ సభ్యులపై పేషంట్‌పై దుర్భాషలాడుతూ ఇంటికి పంపించారు. తప్పని పరిస్థితిలో ఇతర ఆస్పత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. ఒకే అపెండిక్స్ ఆపరేషన్ ను వారం లో రెండుసార్లు ఆపరేషన్ చేసి ఎక్కువ మొత్తంలో డబ్బులు 86వెలు దండుకున్న ఆదర్శ హాస్పిటల్ యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ ను సీజ్ చేయాలని సోమవారం నాడు జిల్లా డిఎంహెచ్ఓకి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, పేదలను మోసం చేసి సరైన ట్రీట్మెంట్ ఇవ్వకుండా డబ్బులు దండుకుంట్టున్న వికారాబాద్ లో ఉన్న ప్రవేట్ దవకనలపై ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్, మహిపాల్ డిమాండ్ చేశారు, లేనిచో ఆందోళన చేస్తమని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, సీఐటీయూ నాయకులు జోగు లలయ్య,కొండాపూర్ కలన్ సర్పంచ్ పరమెష్, జయరాజు, బాలరాజు, భారతమ్మ, అమృతమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్‌తో ప్రభుత్వం భరోసా



- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

బషీరాబాద్, జూన్ 19 మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో జలాల్పూర్ గ్రామానికి చెందిన వెంకటమ్మ % సాయప్ప వారి కుటుంబ సభ్యులకు 20,000 రూ, చెక్కును ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హైదరాబాదులో వారి నివాసం యందు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా విలువైన చెక్కును అందజేయడం జరిగింది ఈ సందర్భంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల కుటుం బాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతో ఉపయో గపడుతుందని దీని ద్వారా కార్పొరేట్ హాస్పిటల్ లో నిరుపేదలకు వైద్యం చే యించుకోవచ్చని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు నీళ్లపల్లి సుధాకర్ రెడ్డి శంకర్ రెడ్డి సూర్య ప్రకాష్ తమన్నా సిద్రరామప్ప నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలి: మంత్రి







సూర్యాపేట, జూన్ 19, మనం ప్రతినిధి : 70 ఏళ్ల పరియిపాలనలో ధ్వంసమైన పర్యావర ణానికి తెలంగాణ హరితహారం గొప్పవరమని, భవిష్యత్ తరాలకు మంచి వాతరణనాన్ని ఇచ్చేందుకు, రాష్ట్రంలో 30 శాతం అడవిని పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యుత్శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ విడుత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.... 2014కు ముందు అటవిశాఖ కే పరిమితమైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని, పట్టించుకునే నాథుడే లేడని, కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ఉద్యమం నడిపించిన తీరుగానే హరిత ఉద్యమం నిర్వహించి, తాను నమ్మిన ప్రకృతి పునరుజ్జీవనాన్ని తెలంగాణ సమాజంలోని ప్రతి ఒక్కరి మదిలో ఎక్కేలా చేయటంలో కేసిఆర్ పాత్ర కీలకమన్నారు. దశాబ్దాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో చూడముచ్చటగా ఉందంటే ఇదంతా ముక్యమంత్రి కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలం గాణ హరితహారం కార్యక్రమం వల్లనే సాధ్యమైందన్నారు. ప్రజల బ్రతుకు చిత్రాన్ని మార్చడమే కాదు, ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం, సకల జీవరాశులను సంరక్షించడం, యావత్ దేశానికి సగర్వ రంగా చాటిచెప్పిన ధార్మనిక ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ పునర్ని ర్మాణమంలో భాగమేనని అన్నారు. అతితక్కువ కాలంలో దేశంలో అత్యధిక గ్రీన్ రివల్యూషన్ సాధించిన రాష్ట్రం తెలంగాణ అని, తొమ్మిదే ళ్లలో జిల్లాలో 7.50 కోట్ల మొక్కలు నాటగా, రాష్ట్ర వ్యాప్తంగా నాటిన 273.33 కోట్ల మొక్కలు చెట్లుగా మారి ఆక్సిజన్‌తో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్నాయన్నారు. 9 విడుతలో ఒక్కరోజే 2లక్షల మొక్కలు నాటుతుండగా, వర్షాలుపడిన అనంతరం హరితహారం కార్యక్రమమని వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తుంగతుర్తి నియోజక వర్గం నాగారం మండలం ఈటూర్ గ్రామంలో స్థానిక శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ కార్యాలయంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా 9వ విడుత హరిత హారం కార్యక్రమంలో సోమవారం సామూహికంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, భావితరాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మొక్కలను నాటి మంచి వాతవరణాన్ని అందించాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, రవి, ఎఓ సురేష్, సిఐలు శివశంకర్, రాజ శేఖర్, సోమ్ నారాయణ్‌సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ కార్యాలయంలో హరితహారం

జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా ఆధ్వర్యంలో దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా 9వ విడుత హరితహారం సందర్భంగా సోమవారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నారాయణగౌడ్, సీఈఓ సురేష్, జడ్పీటిసి సభ్యులు పుల్లారావు, దూపాటి రవి, ఎంపిడిఓ, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరితోత్సవం



హాలియా, జూన్ 19(మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హాలియా పురపాలక సంఘ పరిధిలోని అలీ నగర్ ఎన్ఎస్పి కాల్వకట్ట పక్కన హరితోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి , మున్సిపాలిటీ చైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య హాజరై ప్రారంభించారు. 1 వ వార్డు కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, 3 వ వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాసులు, 11వ వార్డు కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు, చాపల సైదులు, ఇతర డిపార్ట్మెంట్ అధికారులు, పుర ప్రముఖులు, మహిళా సంఘ సభ్యులు, ఆర్.పి లు , మున్సిపల్ సిబ్బంది అందరూ ర్యాలీగా వచ్చి మొక్కలు నాటారు.

## ఘనంగా సోం రమేష్ జన్మదిన వేడుకలు



బీబీనగర్, జూన్19, (మనం న్యూస్) : గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్ కురుమ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగబస్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వాకిటి బస్వా రెడ్డి, ధర్మకర్త బద్దం అంజయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ డబ్బికార్ రాజేశ్వర్, వెంకిర్యాల కో ఆప్షన్ సభ్యులు చింతల రఘుపతి, మడుపు రాకేష్, నాయకులు వాకిటి యాదిరెడ్డి, ముస్లిం మైనారిటీ మండల కోశాధికారి హుస్సేన్, యూత్‌సెక్రటరీపొట్నగారి శివ తదితరులు పాల్గొన్నారు.

## 57 మందికి లక్ష నలబైవేలు



సూర్యాపేట టౌన్, జూన్ 19 మనం న్యూస్ః నూతనకల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన మత్స్య సహాకార సంఘంలో అక్రమంగా 57 మంది మత్స్యకార్మికుల పేర్లను ఎలాంటి స్కిల్ టెస్టులు లేకుండా జాబితాలోకి అక్రమంగా ఎక్కించారని అందుకు గాను రూ. 1,40లక్షలను మాజీ చైర్మన్ తలారి భద్రయ్య నుండి మత్స్యశాఖలలో కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీరామ్ తీసుకున్నాడని సోమవారం జిల్లా కార్యలయం ముందు కొంతమంది మత్స్య కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ విషయమై టైపిస్ట్ శ్రీరామ్‌ను నిలదీశామని, గ్రామ ప్రజలు కొందరు, చైర్మన్ భద్రయ్య కూడా ఒక్కొక్కరి వద్దనుండి రూ. 3100 మూట చెప్పినట్లు పేర్కొన్నారని, నిజ నర్ధారణ కొరకు పచ్చని ఆకును పట్టుకుని ప్రమాణం చేయమనటంతో అతను నిరాకరించాడని, తమకు న్యాయం జరిగేంతవరకు విడిచిపెట్టేది లేదని, అవసరమైతే పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా పెడతామని, తమలో తమ (ముదిరాజుల)కు మధ్య చిచ్చు పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై శ్రీరామ్‌ను వివరణ కోరటంతో తనపై అకారణంగా నిందనలు వేస్తున్నారని, మాజీ చైర్మన్ ఇచ్చిన పేర్లను జాబితాలోకి ఎక్కించానన్నారు. ఆందోళన చేపట్టినవారిలో బొడ్డ లక్ష్మయ్య, మన్నెం ముత్తయ్య, పిట్టల సైదులు, వనం వెంక న్న, బంటు శ్రీను, బోడ్డు రాజాలు, దుండిగల శ్రీనివాస్, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్ జూన్ 19 మనం న్యూస్ః జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యలయంలో ఆ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశ వ్యాప్తంగా ప్రజలు అనుభవిస్తున్న కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్రను పాదయాత్ర చేసిన వ్యక్తి రాహుల్ గాంధీఅని, దేశ ప్రజలను ఏకం చేసి, వారి సమస్యలను వినడమే లక్ష్యంగా పెట్టుకుని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. దేశంలోని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే పార్టీ లక్ష్యమని తెలిపారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిలో మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులు, భారీ కేకు ను కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ..... 9 ఏండ్ల ప్రధాని మోడీ పాలనలో కులమతాల పేరుతో ప్రజల మధ్య అంతరాలను సృష్టించి ప్రజాసామ్యాన్ని ధ్వంసం చేశారని అన్నారు. కార్పోరేట్ చేతుల్లో కీలుబొమ్మగా మారాడని, డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ ధరలను అధికంగా పెంచి సాధరణ ప్రజల నడ్డి విరిచాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎన్‌యుఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, నాయకులు హఫీజ్, అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి జమ్మిలాల్, ప్రసాద్, కౌన్సిలర్ భాస్కర్, సర్పంచ్ రామోజీ, మల్లయ్య, రాములు నాయక్, విశ్వేశ్వర్, రామదన్, భాలకృష్ణ, శ్రీను, వంశీ, ఉపేందర్, నర్సింహ, సుధాకర్, వెంకన్న, మధు, నాగాచారి, రవి, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ నిధులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



బీబీనగర్, జూన్19, (మనం న్యూస్) : మండలంలోని జైనపల్లి గ్రామ పంచాయతీ నిధులు రూ.2 లక్షలు అక్రమంగా డ్రా చేసిన సర్పంచ్ మొరుగాడి బాలమల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ నక్కిర్తి రమేష్, కార్యదర్శి గిరిదర్ రెడ్డిలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం నిధుల గోల్ మాల్ జరిగిన తీరును వివరిస్తూ జిల్లా పంచాయతీ అధికారి సునందకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గంగరి శ్రీనివాస్, నక్కిర్తి హరిబాబు, పొట్ట కర్ణాకర్, జింక్క భానోదయ భాస్కర్, సోమ్ నిర్మల గణేష్, తన్తరపల్లి రాజమణి రమేష్ లు పాల్గొన్నారు.

## జాతీయ ఐఐటి ర్యాంకులను పొందిన నారాయణ విద్యార్థులు




సూర్యాపేట టౌన్, జూన్ 19 మనం న్యూస్ః ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో నారాయణ కళాశాలకు చెందిన విద్యార్థులు పదకొండు మంది ర్యాంకులను సాధించారని జిల్లా కేంద్రంలోని నారాయణ రీజనల్ ఇంచార్జ్ జి రమేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం ర్యాంకులను పొందిన విద్యార్థులను కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ఆదివారం ప్రకటించిన ఐఐటి అడ్వాన్స్‌డ్ ఫలితాలలో నారాయణ విద్యాసంస్థలు రావిరాల జోన్‌లో విద్యను అభ్యసించిన సూర్యాపేటకు చెందిన బాలాజీ రెడ్డికి ఆల్ ఇండియా 09వ ర్యాంకు, మరో పదకొండు మందికి జాతీయ ర్యాంకులను వివిధ కేటగిరిల లో సాధించారని పేర్కొన్నారు. ఓపెన్ కేటగిరిలో వినిల్ కృష్ణ 687, పిడబ్ల్యూడి కేటగిరిలో ప్రేమ్ సంతోష్ 12వ ర్యాంకు, ఎస్సీ కేటగిరిలో సాయినాథ్ 101 ర్యాంకు, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో లక్ష్మీప్రసన్న 256, ఓబిసి కేటగిరిలో చెన్నకేశవ గౌడ్ 396ను సాధించారన్నారు. జాతీయ స్థాయిలోఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు సూర్యాపేటకు చెందిన వారందరికి నారాయణ విద్యా సంస్థల కోర్‌డీన్ కీసర వెంకటరెడ్డి అధ్యాపక బృంధానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం చంద్రమోహన్‌రెడ్డి, ఎఓ కృష్ణంరాజు, సిబ్బంది కేశవులు, శంకర్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులలో 12 రకాల నిత్యావసర వస్తువులను ఉచితంగా ఇవ్వాలి




సూర్యాపేట టౌన్, జూన్ 19 మనం న్యూస్ః ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డిటి ప్రియాంకకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక మాట్లాడుతూ..... అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిత్యవరస సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని, 2014 ముందు రూ. 450 ఉండే వంటగ్యాస్‌ధర నేడు రూ. 1250కి చేరిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇప్పటికైన రేషన్ షాపుల ద్వారా సబ్సిడీతో రూ. 500లతో వంటగ్యాస్ అందించాలని అంతేకాకుండా అర్హులైన వారందరికి 12 రకాల నిత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని, రేషన్ కార్డులలో నూతన పేర్ల నమోదుకు ఆన్‌లైన్ చేసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర అఖిల్, సింహాద్రి, నితిన్, మహిళానాయకురాళ్లు, చంద్రకళ,జయమ్మ, మౌనిక, సునీత,సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న దశాబ్ది ఉత్సవాలు



బీబీనగర్ , జూన్19, (మనం న్యూస్) : మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం బీబీనగర్ గ్రామ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన హరిత వారోత్సవాలలో భువనగిరి రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సై యుగెందర్ గౌడ్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బెండ ప్రవీణ్, పంజాల సురేష్ గౌడ్, టంటం రాఘవేందర్, గోరు కంటి సత్యలక్ష్మి గండయ్య, మంగ లత లింగేష్ ,కోఅప్షన్ సభ్యులు మంగ ఆశోక్ , అంజనేయులు శర్మ ,గోరుకంటి నరేశ్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## పండుగ వాతావరణంలో హరితహారం

- హుజూర్‌నగర్‌ను హరితవనంగా తీర్చిదిద్దాలి
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్, జూన్ 19,మనంన్యూస్ః దేశంలో అత్యధికంగా గ్రీనరీ పెరుగుదల సాధించిన రాష్ట్రంగా తెలంగాణ ఉందని దీనికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా యజ్ఞంలా చేపడుతున్న హరిత హర కార్యక్రమ ఫలితమే అని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బీ కార్యాలయంలో నిర్వహించిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అధికారులు, విద్యార్థులతో క లిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉద్యమంలా రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కే సీఆర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న హరితహార కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛందసంస్థలు విరివిరిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి భవిష్యత్త్ తరాలకు పచ్చటి ప్రకృతిని అందించాలన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ ఇదే స్ఫూర్తితో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అటవి శాఖ అధికారి ఎం. గౌతమ్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పిలు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.



## సీఎం కేసీఆర్ నాటిన మొక్క వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే



చిట్యాల, జూన్ 19(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకునినేడు హరిత దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ నాటి న మొక్క వద్ద పూజలు చేసి మొక్కలు నాటిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి. హరిత హరం కార్యక్రమంలో సీఎం కేసీఆర్ నాటిన మొక్కల వలన తెలంగాణ రాష్టం పచ్చదనం నిండి పోయింది.పర్యావరణ పరి రక్షణ కోసం సీఎం కేసిఆర్ హరితహరం కార్యక్రమంను ముందుకు తీసుకెళ్తున్నారు అని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా హరితహారం

- ఒకే రోజు 6లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం
- జిల్లాలో 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యం
- హరితహారంలో కరీంనగర్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ కార్పొరేషన్ అవార్డు
- రాష్ట్ర బీసీ సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో,జూన్ 19( మనం న్యూస్) :ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా,ఆరోగ్యవంతమైన తెలంగాణగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హరితహారం కార్యక్రమం చేపట్టారని రాష్ట్ర బీసీ సంక్షేమం పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 7వ డివిజన్ తీగల వంతెన వద్ద హరిత దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు గా భావించి ఆకుపచ్చని తెలంగాణను ఆవిష్కరించడమే లక్ష్యంగా జులై 3, 2015 సంవత్సరంలో తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటినుండి కోట్లాది మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనం ఫరిఢ విల్లుతున్నదని అన్నారు. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేసి పచ్చదనం పెంచడం జరుగుతుందన్నారు. 2023 సంవత్సరంలో జిల్లాలో 9వ విడత హరితహారం కార్యక్రమంలో 44 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందన్నారు. సోమవారం ఒకే రోజు 6లక్షల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుకు లక్షలాది మొక్కలు నాటి భావితారాలకు అందివ్వాలని మంత్రి తెలిపారు.ఈనెల 21న రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ కేబుల్ బ్రిడ్జి ను ప్రారంభించనున్నారని ఇట్టి కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్, నగర మేయర్ వై. సునీల్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, డి ఈ మాసూద్, కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్, కోల మాలతి సంపత్, ప్రజా ప్రతినిధులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జూన్ 19 (మనంన్యూస్): నగరంలోని 46వ డివిజన్ చౌరస్తాలో కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ మరియు కలిమ్ ఆధ్వర్యంలో యువ నాయకులు రాహుల్ గాంధీ53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేశారు. ముఖ్య అతిధులుగా కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్,మరియు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజ్ ,మరియు ఎస్ఏ మోసిన్ పాల్గొన్నారు.అంజన్ కుమార్ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లయిఖ్ ఖాద్రి, మహ్మద్ అమీర్ గంగుల దిలీప్, నేహాల అహ్మద్, నవజ్ షా మొహమ్మద్, రొల్ల సతీష్, సాదిక్, అక్బర్, అబౌట్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చూపాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, జూన్19 (మనం న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్జయంతి అన్నారు.సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 17 ఫిర్యాదులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలించి, అట్టి దరఖాస్తులకు సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కస్తూర్బా విద్యార్థినులు



వీణవంక, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం హరితమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థినీలు హరితహారం నర్సరీని సందర్శించి వివిధ రకాల మొక్కల గూర్చి అడిగి తెలుసుకొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిగేటి లావణ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మోడల్ స్కూల్‌లో తెలంగాణ విద్యాదినోత్సవం

వీణవంక, జూన్ 19 (మనం న్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో గల మోడల్ స్కూల్ లో నేడు (మంగళవారం) తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పాఠశాలలో తెలంగాణ విద్యాదినోత్సవాన్ని నిర్వహించబడునని పాఠశాల ప్రిన్సిపాల్ డా॥ ఎ. వేణు గోపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 7:30 గంటలకు ర్యాలీ,9:30గంటల నుండి 11గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉదయ్‌నందన్‌రెడ్డి

వీణవంక, జూన్ 19 (మనం న్యూస్): మండలకేంద్రానికి చెందిన లోకిని రాజమ్మ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న యుప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి రాజమ్మ మృతి పట్ల తన ప్రగాఢసా నుభూతిని వ్యక్తం చేసి తన అనుచరులతో ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ హమీద్, మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, వెన్నంపల్లి నారాయణ, చిట్టి,కుమార్, శేఖర్, రమేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో హరితోత్సవం

- కమీషనరేట్ లో మొక్కలు నాటిన పోలీస్ కమీషనర్



కరీంనగర్ క్రైం, జూన్ 19 (మనం న్యూస్): హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు వివిధ విభాగాల చెందిన అధికారులతో కలిసి మొక్కలను నాటారు.శాస్త్రీయ పద్ధతిలో మొక్కలు నాటిన తర్వాత నీళ్లు పోశారు. హరితోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని కమీషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూపర్యావరణం పరిరక్షణ కోసం ప్రతి పౌరుడు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నాటిన మొక్కల పరిరక్షణకు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చెప్పారు. కమీషనరేట్ వ్యాప్తంగా విడతల వారీగా మొక్కలను నాటే కార్యక్రమాన్ని కొనసాగించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపి ఎస్ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి (సిఏఆర్) ఎం.భీంరావు, ఏసిపి లు సి ప్రతాప్, పి కాశయ్య, ఎస్బిఐ జి వెంకటేశ్వర్లు, సృజన్ రెడ్డి ,ఆర్ఐలు శేఖర్ బాబు, సురేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కరీంనగర్, జూన్ 19 (మనం న్యూస్): నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరాచౌక్ వద్ద రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ నగర ,కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఖార్ఖనగడ్డ వృద్ధాశ్రమంలో దండి రవీందర్,మెరాజ్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఖరీముల్లాషా దర్గా వద్ద జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజ్, నగర మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అఖిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. హౌసింగ్ బోర్డులోని వృద్ధాశ్రమంలో నెల్లి నరేష్,లయక్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో అంజన్ కుమార్,శ్రవణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చర్ల పద్మ,బోనాల శ్రీనివాస్,గడ్డం విలాస్ రెడ్డి,షబానా మహమ్మద్,పోరండ్ల రమేష్,ఊరడి లత,మెతుకు కాంతయ్య, ఎండి చాంద్,షేక్ షెహెన్ష,ఎజ్రా దేవ్,కంకణాల అనిల్ కుమార్, ఎగ్గడి శారద,ముక్క భాస్కర్,దన్న సింగ్,సలిమొద్దిన్, అష్రాఫ్, బొబ్బిలి విక్టర్,నదిమ్,అన్న జ్యోతి,ఎజ్రా దేవ్,ముల్కల కవిత, హనీఫ్,ఆంజనేయులు,సాయిరాం, ముల్కల యోనా తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకాసురులపై సామాన్యుల విజయం



వీణవంక, జూన్ 19 (మనంన్యూస్): ఇసుక అక్రమ రవాణాపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమంలో మండలానికి చెందిన సామాజిక కార్యకర్తలు సంది సురేందర్‌రెడ్డి,ముదిగంటి వెంకట్‌రెడ్డి, మార్వాడి సుదర్శన్ లు దరఖాస్తు చేయగా జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ సానుకూలంగా స్పందించి అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణాపై ఎట్టకేలకు సుప్రీం కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని స్థానిక అధికారులకు, జిల్లాలోని ఎనిమిది క్వారీలలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ ,రవాణాను నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

## చెట్లే జీవానాధారం

వీణవంక, జూన్ 19 (మనంన్యూస్): మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో హరితఉత్సవ కార్యక్రమంలో భాగంగా రైతు బొబ్బల విజెందర్‌రెడ్డి బెనిఫిషరీ ల్యాండ్‌లో మునగ ప్లాంటేషన్ ను సోమవారం గ్రామ సర్పంచ్ కొల్లూరి సంధ్య బాపురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు చెట్లే జీవానాధారం అని, ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల దామోదర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దాసరి వీరప్రతాప్, ఎంపిటిసి సంగ స్వరూప, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు స్వర్ణారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్నసేవకు తరలిన భక్తబృందం



వీణవంక, జూన్ 19 (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన 12మంది మహిళ భక్త బృందం సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి సేవ నిమిత్తం తరలివెళ్లారు. ఇదే స్ఫూర్తిగా రాబోయే రోజుల్లో తిరుమల శ్రీవారి సేవకు తరలివెళ్తామని భక్తబృందం ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర స్థాయి చదరంగ టోర్నమెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జడ్పీ సీఈవో



కరీంనగర్, జూన్ 19 (మనంన్యూస్): జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్, అండర్-13 వేరు వేరు కేటగిరీలలో జరిగే చెస్ టోర్నమెంట్ పోస్టర్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జడ్పీ సీఈవో ప్రియాంక కర్ణన్ ఆవిష్కరించారు. ఈనెల 24, 25 తేదీలలో బైపాస్ రోడ్డు బొమ్మకల్లులోని 'వి కన్వెన్షన్' లో ప్రతిష్టాత్మకంగా ఈ టోర్నమెంట్ జరగనున్నట్లు జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి కనకయ్య, టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ తెలిపారు. మొత్తం 50 వేల రూపాయల నగదు బహుమతులు, సుమారు 32 ట్రోఫీలతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ టోర్నమెంట్ కు ఔత్సాహికులైన క్రీడాకారులు ఈనెల 20వ తేదీలోపు రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఓపెన్ కేటగిరిలో 600 రూపాయలు, అండర్-13 కేటగిరీలో 500 రూపాయలు ఫోన్ పే (8341206989 / 9160160161) ద్వారా చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు.ఈ టోర్నమెంట్ కు సహకారం అందిస్తున్న 'వీ కన్వెన్షన్' యాజమాన్యానికి, వెంకట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.అనూష్ కుమార్, కుమార్,అరుణ్,సృజన్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని పని చేయాలి

కరీంనగర్‌బ్యూరో, జూన్ 19 (మనం న్యూస్) : పచ్చదనం పరిశుభ్రత విభాగాల్లో అవార్డు పొందిన పర్లపల్లి గ్రామం మిగిలిన అన్ని గ్రామపంచాయితీలకు ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం ఐఎస్ఓ9001 సర్టిఫికేట్ తో పాటు ప్లాస్టిక్ వేస్ట్ మరియు మేనేజ్మేంట్ లిక్విడ్ అండ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ విభాగాల్లో మరియు పరిశుభ్రత పచ్చదనం విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామంగా పర్లపల్లి నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితీగా తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో బాగంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో జరిగిన పల్లెప్రగతి దినోత్సవంలో అవార్డును తీసుకోని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ గ్రామాన్ని మరిన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకోని ఆదిశగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పరిశుభ్రత, పచ్చదనంతో ఉండేలా కృషిచేసిన గ్రామ సర్పంచ్ మాదాడి భారతి నర్సింహారెడ్డి, యంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్, యంపిడిఓ రవీందర్ రెడ్డిలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడు, ఎంపీ డీవో రవీందర్ రెడ్డి, ఎంపీపీ వనితా దేవేందర్ రెడ్డి,సర్పంచ్ మాదాడి భారతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన శాఖాంబరీ ఉత్సవాలు



కరీంనగర్, జూన్ 19( మనం న్యూస్): కరీంనగర్ మండలం నగునూ ర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో ఆషాడమాసం శాఖాంబరీ ఉత్సవాలు ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యా యి. శాఖాంబరీ ఉత్సవాలలో భాగంగా శ్రీదు ర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, విశేష హారతులిచ్చారు. భక్తులు అమ్మవారిని ధర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ డోర్నకల్ నియోజకవర్గం

- ప్రజలకు సంక్షేమం, గ్రామాలకు ప్రగతి
- అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్





మరిపెడ, జూన్ 19 (మనం న్యూస్): ప్రజలకు సంక్షేమం, గ్రామాలకు మౌలిక వసతులు కల్పిస్తూ అభివృద్ధికి కేరాఫ్ గా నియోజకవర్గాన్ని మార్చానని, గడచిన నాలుగేళ్లుగా చేసిన పనులు అందరి కళ్ల ఎదుటే ఉన్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. నియోజకవర్గం లోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు, ఫించన్లు అందిస్తున్నామని, బీఆర్ఎస్ తోనే నేడు గ్రామాలు నూతన శోభను సందరించుకుని పచ్చదనంతో ఫరిడవిల్లుతున్నాయన్నారు. సోమవారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, గాలివారిగూడెం గ్రామపంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి పనులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి శంకుస్థాపనలు చేసి, గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసున్నారు. వారికి కావల్సిన వసతులను మంజూరు చేస్తూ, సకాలంలో పనులు పూర్తి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. తొలుత అబ్బాయి పాలెం, గాలివారిగూడెం గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటారు. అనతంరం జరిగిన రోడ్ షోలో మాట్లాడుతూ కేసీఆర్ విజన్ తోనే నేడు హరిత తెలంగాణ, పచ్చటి తెలంగాణ సుసాధ్యమైందని కొనియాడారు. పల్లె ప్రకృతి వనాలు, హరితహారం, రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకం, తదితర కార్య క్రమాలతో గ్రీనరీలో నేడు బెంగళూరును వెనక్కి నెట్టి ముందు స్థానంలోకి వచ్చామన్నారు. నేడు పల్లెలు పచ్చదనానికి ఆహ్లాదానికిక కేరాఫ్ గా నిలుస్తున్నాయన్నారు. అబ్బాయిపాలెం, గాలివారి గూడెం పంచాయతీల పరిధిలో గత నాలుగేళ్లలో చేసిన అభివృద్ధిని, అందించి పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, సీఎంఆర్ఎఫ్ వంటి సంక్షేమాలను ప్రజలకు గుర్తు చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో తాను చేసిన సేవ మరే నాయకుడు చేయలేదన్నారు. ప్రజలకు పెద్ద అండగా ఉంటూ అనునిత్యం వారిక కష్టాలను తీరుస్తున్నానన్నారు. గ్రామాలకు వస్తున్న ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పూల మాలలు డప్పు వాయిద్యాలు, గిరిజన నృత్యాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుడితి మహేం దర్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, మాజీ జడ్పీటీసీ బాల్నే మాణిక్యం, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్ రెడ్డి, అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, గాలివారిగూడెం సర్పంచ్ ఎడెల్లి రామయ్య, పీడీ జిల్లా అధికారి సన్నాసయ్య, బీఆర్ఎస్ గాలివారిగూడెం మహిళా అధ్యక్షురాలు నారెడ్డి కవిత, అబ్బాయిపాలెం పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, గాలివారిగూడెం పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఎంపీడీవఓ కేలోత్ ధన్సింగ్, విద్యుత్ ఏఈ పావని, బీఆర్ఎస్ నాయకులు పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చెక్కుల అందజేత

- మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య



తొర్రూర్, జూన్ 19 (మనం న్యూస్) : ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన చెక్కులను ముగ్గురు లబ్ధిదారులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అందజేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాల సమున్నతికి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా ఎస్సీలలోని పేద రైతులు వ్యవసాయ భూములు అభివృద్ధి మైనర్ ఇరిగేషన్ విద్యుత్ లైన్లు కనెక్షన్ల ఏర్పాటుకు కార్పొరేషన్ ద్వారా నేరుగా రుణాలు పొందవచ్చు అన్నారు. బ్యాంకుల సహకారంతో ట్రాక్టర్లు సరుకు రవాణా కోసం నాలుగు చక్రాల వాహనాలు క్యాబ్లు ఆటోలు మినీ డైరీ కింద గేదెలు ఆవులు కొనుగోలుకు కార్పొరేషన్ నుండి ఇవి మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు దొంగరి శంకర్, జై సింగ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి



కేసముద్రం, జూన్ 19 (మనం న్యూస్ ): మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పల్లె దవాఖానా ఆవరణలో సోమవారం రోజున దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. చెట్లు అనేది మానవ మనుగడకు చాలా ముఖ్యమైనది కావున ప్రతి ఒక్కరు కూడా చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేసినారు. రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి మాట్లాడుతూ అడవులు అంతరించి పోవడం ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడి వర్షాలు పడే అవకాశాలు తక్కువ అని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జాఫర్,రెడ్ క్రాస్ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు గొర్రె వెంకన్న, ఏఎన్ఎం లు స్వర్ణలత, శ్రీలత,వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ గోడిశాల అనిల్, వివోఏ లు మెంచు పద్మా, తీగల సునీత, అంగన్వాడి టీచర్ కందుకూరి కొండలమ్మ, డ్వాక్రా గ్రూప్ మహిళలు, ఉపాధి హామీ కూలీలు, కండె బిక్షపతి, కాలేరు గోపయ్య, గోడిశాల సైదులు, కండె ముత్తయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్లే మనకు జీవనాధారం

- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి



పెద్దవంగర, జూన్ 19, (మనం న్యూస్) : ప్రతీ ఒక్క జీవికి చెట్లే జీవనాధారం అని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయిలు అన్నారు, సోమవారం రోజున మండలంలో చిట్యాల గ్రామంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో స్థానిక సర్పంచ్ రావుల శ్రీనివాసరెడ్డితో కలిసి ఎంపీపీ ఈదురు రాజేశ్వరి మొక్కలు నాటారు, పెద్దవంగర మండల కేంద్రంలో హరితోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి రామచంద్రయ్య శర్మతో కలిసి జెడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్ పల్లె ప్రకృతి వనం మరియు నర్సరీలలో మొక్కలను నాటారు, ఈ సందర్భంగా ఎంపీపీ జడ్పిటిసి మాట్లాడుతూ పల్లెలన్నీ పచ్చదనంతో హరిత వనాలను సంతరించుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని జెడ్పిటిసి అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, ఎంపిటిసి ఎదునూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు కోణం రమేష్, భవాని, ప్రధానోపాధ్యాయులు అల్లందాస్ బిక్షపతి, ఉపాధ్యాయులు వెంకన్న, నరేష్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీశైలం, సమ్మయ్య, ఈసీ సురేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, రాజు, అశోక్, సిసి సుధాకర్, ఫీల్ అసిస్టెంట్ ఆకారం మహేష్, సిఏలు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగుల నిరసన



మహబూబాబాద్, జూన్ 19 (మనం న్యూస్) : మహబూబాబాద్ తహశీల్దార్‌పై ఆదివారం జరిగిన దాడికి నిరసనగా మహబూబాబాద్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగు లకు భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగరీత్యా సర్వేకు వెళ్లిన తహశీల్దారుపై గిరిజనుల దాడి విచారకరమన్నారు. ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది టీఎన్జీవో, ఎన్జీవో నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో హరిత విప్లవం

- ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్





మహబూబాబాద్, జూన్ 18:(మనం న్యూస్) : తెలంగాణలో హరిత విప్లవం వస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ అధికారులు నిర్వ హిస్తున్న హరితహార దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని శాఖ అధికారులు చేపట్టిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జమాండ్లపల్లి శివారు లో గల అర్బన్ పార్కులో, జిల్లా ఫారెస్ట్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన హరితహారం ఫోటో ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ కే శశాంకతో కలిసి తిలంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత సీఎం హరితహార కార్యక్రమానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి అడవుల పెంపకం పై దృష్టి సారించారని అన్నారు. రాబోయే తరాలలో మొక్కలు నాటినదే మానవమనుగడ కొనసాగదని అందుకు హరిత హరం కార్యక్రమం అవసరమని ఎనిమిది సంవత్సరాలుగా హరితర కార్యక్రమాన్ని నిర్వహించి హరిత తెలంగాణగా మార్చారని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి మానవ మనుగడకు తోడ్పాటును అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరి కృషి వల్లనే హరిత విప్లవం సాధించుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోడి.ఎఫ్.ఓ రవి కిరణ్ ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్ గారు, యాళ్ల మురళీధర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ బృందం అధికారులు, భారాస నాయకులు తదితరులు ఉన్నారు

## హరితహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ శశాంక



మహబూబాబాద్, జూన్ 19(మనం ప్రతినిధి): హరితహారం కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ను పురస్కరించుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ సహాయ కలెక్టర్ పింకేష్ కుమార్ అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ డి ఎఫ్ ఓ రవికిరణ్ ఎస్పీ శరత్చంద్ర పవర్ లతో కలిసి కలెక్టర్ తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ పార్క్ లో మొక్కలను నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... మొక్కల ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ ముందుగా తెలుసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమం విశిష్టత ఇతర దేశాలు గౌరవించినంతగా మన దేశంలో లేదని అందుకే పర్యావరణ సమతుల్యత లేకపోవడం వాతావరణం ప్రభావం చూపుతున్నది అన్నారు.ప్రతి ఒక్కరు మొక్కల గురించి ఆలోచిస్తూ ప్రచారం చేస్తూ సంరక్షణ బాధ్యతను చేపడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను ఇస్తూ నాటింపచేయాలన్నారు. ఈ జీవన ప్రక్రియ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. జిల్లాలో 8 లక్షల ఎకరాల విస్తీర్ణం ఉందని 3.60 లక్షల ఎకరాలు అడవి ఉండి తీరాలన్నారు. మొక్కల నాటడం సామాజిక బాధ్యతగా గుర్తిస్తూ ప్రజా ఉద్యమంలా మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ... 30% అడవులు ఉండాల్సి ఉండగా 23 శాతం మాత్రమే ఉందని సకాలంలో వర్షాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న మన్నారు. ప్రతి ఇంటిలో మామిడి జామ నిమ్మ మొక్కలే కాక పూల మొక్కలు కూడా నాటుకోవాలన్నారు. పెరుగుతున్న జనాభా కనుగొనంగా మొక్కలు శాతం పెరగవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం హరితహారం పై నిర్వహించిన పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించారు. అంతకుముందు అటవీశాఖ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ వద్ద ఉన్న మదర్ తెరిసా విగ్రహం వద్ద నుండి బస్టాండ్ వరకు నిర్వహించనున్న తెలంగాణ హరితోత్సవం ర్యాలీని దశాబ్ది ఉత్సవాల మోడల్ అధికారి మహబూబాబాద్ శాసనసభ్యులు జిల్లా అటవీ శాఖ అధికారి రవికిరణ్ తో కలిసి శంకర్ నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ పాటలచే హరితోత్సవం కార్యక్రమ విశిష్టతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి జడ్పిటిసి ప్రియాంక మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ జిల్లా అధికారులు అటవీ శాఖ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ దరఖాస్తులను పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ అభిలాష



మహబూబాబాద్, జూన్ 19(మనం ప్రతినిధి): గ్రీవెన్స్‌లో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం.డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కురవి మండలం మొదగులగూడెం గ్రామానికి చెందిన కొమ్మరాజుల రాములమ్మ తనకు తాను గ్రామ శివారులో గల కొంత భూమిని తన కూతురు వేరే కారణంతో నన్ను మోసం చేసి తన పేరుపై కొంత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని, పట్టా పాసుపుస్తకము తీసుకున్నదని అన్యాయంగా తన పేరుపై ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న తన కూతురిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరారు.కేసముద్రం మండలం ఉప్పారపల్లి గ్రామానికి చెందిన తిరుగుడు వీరస్వామి తన పెద్దకుమారుడు 4వ బెటాలియన్ లో ఉద్యోగం చేస్తూ తనను తన భార్యను పట్టించుకోకుండా, బెదిరింపులకు పాల్పడుతున్నాడని కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తన కుమారుడు ప్రభుత్వ ఉద్యోగిగా ఉండడం వలన వృద్ధాప్య పెన్షన్ కూడా రావట్లేదని తమ బ్రతుకు దెరువుకు తమ కుమారుడి జీతం నుండి 10 వేల రూపాయలను నెలవారీగా ఇప్పించి మమ్మల్ని ఆదుకోవాలని కోరారు.నరసింహులపేట మండలం రామన్న గూడెం గ్రామం బొడ్యతండా కు చెందిన సురేష్ తన కుమారునికి మరిపెడ ఎస్టీ గురుకులంలో 6వ తరగతి ప్రవేశానికి అవకాశం కల్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణానికి చెందిన భూక్య శాంతి తనకు 371/2/2 లోని 20 గుంటల భూమి రికార్డు పరంగా 1958 పట్టా ల్యాండ్ గా తన పేరుపై ఉండగా ఎన్ ఒ సి కొరకు దరఖాస్తు చేసుకోగా గవర్నమెంట్ భూమి అని తనకు ఎన్ ఒ సి నిరాకరిస్తున్నారని, అందులో ఇదివరకే అన్ని పర్మిషన్ ల తో ఇంటిని నిర్మించుకున్నానని అట్టి భూమి పై ఎన్ ఒ సి ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో వచ్చిన (92 ) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు తగు చర్యలకై ఆదేశించనైనది.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మూలమర్రితండా జీపీకి తాళం

- సర్పంచ్ కుమారుడి ఆగడాలపై ప్రజల ఆగ్రహం
- తండా అభివృద్ధిని అడ్డుకుంటున్నాడని మండిపాటు
- సీసీ రోడ్లకు తీర్మానం ఇవ్వకుండా ఇబ్బంది
- న్యాయం చేయాలని నిరసన



మరిపెడ, జూన్ 19(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం మూల మర్రితండా గ్రామపంచాయతీకి తండా వాసులు సోమవారం తాళం వేశారు. సర్పంచ్ కుమారుడి ఆగడాలు మితిమీరిపోతున్నాయని, తండాలో ఏ పని చేయనివ్వటంలేదని, సీసీలకు వీడీసీ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడంటూ తండాలోని రోడ్డుపై ట్రాక్టర్ అడ్డుగా పెట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తండా వాసులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కోసం తండాలను జీపీలుగా చేసి వాటికి నేరుగా నిధులు అందిసున్నారని, కానీ మూల మర్రి తండాను అభివృద్ధి చేయకుండా సర్పంచ్ కుమారుడు అడ్డుపడుతున్నార న్నారు. తండాలో ఏ పని జరగాలన్నా కూడా పంచాయతీ నుంచి క్లీయరె న్స్ ఇవ్వాల్సిం ఉంటుందని, కానీ మంజూరైన రోడ్లకు వీడీసీ ఇవ్వాలని నెలల కొద్ది తిరుగుతున్నా ఇవ్వకుండా సర్పంచ్ కుమారుడు ఇబ్బందు లకు గురి చేస్తున్నాడన్నారు. ఇదేమిటని ప్రశ్నించగా మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు. తండాలో పెద్దమనిషిగా చెలామని అవుతూ అన్ని వ్యవహారాలు చక్కబెడుతున్నాడని, చాపల చెరువులో సైతం అవినీతికి పాల్పడ్డాడని ఆరోపించారు. పక్కనే ఉన్న దారావత్ తండాకు అన్ని పనులు చేసుకుంటూ మా తండాకు అన్యాయం చేస్తున్నాడని, ఇలాగైతే తండాలో ఉండలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో భూక్య రఘు, భూక్య మంచ్యా, తేజావత్ సక్రాం, వాంకుడోత్ బాలాజీ, భూక్య వాల్య, వాసు, రాములు, శంకర్, భూక్య నీల, తదితరులున్నారు.

## ఆకుల లక్ష్మయ్య ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్




మహబూబాబాద్, జూన్ 19(మనం న్యూస్) : అమరజీవి సిపిఎం సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మయ్య చూ పిన ఎర్ర జెండా అడుగుజాడల్లో చేసిన పోరాటాన్ని ముందుకు తీసుకొని పోవడం కోసం, కష్టజీవుల, పేదల సమస్యల సాధన కోసం ముందుకు సాగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం ఆకుల లక్ష్మయ్య 17 వర్ధంతి సభ బానొత్ సీతారాం అధ్యక్షతన పెరుమాండ్ల జగన్నాథం భవన్లో 17 వ వర్ధనతి సభ నిర్వహించారు. ఈ సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల సాధన కోసం జీవితకాలం పోరాడిన గొప్ప నాయకుడు లక్ష్మయ్య అని అన్నారు. పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు కావాలని వారికి సకల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు, ఉద్యమాల్లో ముందుండి పోరాడారని అన్నారు. ఈరోజు ఎర్రజెండా పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, పేదలు, ఆకలి, దరిద్రం ఉన్నంతకాలం పోరాటాలు, ఎర్ర జెండా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడడమే లక్ష్మయ్యకు మనమిచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజు నాయకులు కుర్ర మహేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి,నల్లపు సుధాకర్, కుమ్మరిగుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, చాగంటి భాగ్యమ్మ, బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పుడమి పులకరించేలా.. ప్రకృతి పరవశించేలా

- హరితహారంతో విప్లవాత్మకమైన మార్పు
- రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జూన్ 19 (మనం బ్యూరో): పుడమి పులకరించేలా ప్రకృతి పరవశించేలా హరితహారం పథకం రాష్ట్రంలో విప్లవాత్మమైన మార్పును సృష్టించిందని, రాష్ట్ర సాధన తర్వాత ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పునర్ నిర్మాణ ఎజెండాను భుజానికి ఎత్తుకుని విజయవంతంగా అమలు చేయడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని సోమవారం హరితోత్సవం సందర్భంగా ఖమ్మం నగరం ఎల్బీ నగర్ లోని ఎన్ఎస్పి కెనాల్ వాక్ వే గట్టు పొడవునా 5 వేల మొక్కలు నాట తలపెట్టిన కార్యక్రమాన్ని రవాణా శాఖ మంత్రి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజలు మొక్కలు నాటి ప్రారంభించారు. అనంతరం వెలుగుమట్ల అర్బన్ పార్క్ నందు అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రం పచ్చలహారంలా మారాలనే ఉద్దేశంతోనే ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం రాష్ట్రంలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చిందని, కోట్ల చెట్లు నాటడం





వల్లే నేడు ఈ మాత్రం పర్యావరణం ను కాపాడుకున్నామని లేనిచో మనం తీవ్ర ప్రమాదంలో పడే వారమని అన్నారు. హరితహారం కార్యక్రమం వల్ల రాష్ట్రంలో అడవులు 6 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తొలినాళ్లలోనే తీసుకున్న అత్యంత ప్రాధాన్యతా కార్యక్రమాల్లో తెలంగాణకు హరితహారం ఒకటని, మన వారసులకు, రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన పచ్చని ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పమే హరితహారానికి పునాది అని ఆయన అన్నారు. ఇలా ప్రతిఒక్కరూ ఆలోచించటంతో పాటు, ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు దక్కిందన్నారు. హరిత తెలంగాణ సాధనలో ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యమే పచ్చని విజయానికి సాక్షిగా నిలిచాయని, ఇలా రాష్ట్రమంతటా పచ్చదనం వెల్లివిరియాలంటే తెలంగాణకు హరితహారం నిరంతర ప్రక్రియలా కొనసాగాలని మంత్రి అన్నారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ మన జీవన విధానంలో భాగం కావాలని, ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటాడంజరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 14, 864 నర్సరీల ఏర్పాటు చేశామని, హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల ఖర్చు చేశామన్నారు. ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా - స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ రిపోర్టు 2021 ప్రకారం 2015-21 మధ్య రాష్ట్రంలో ఫారెస్ట్ కవర్ 6.85 శాతం పెరిగిందని వివరించారు. కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం రోజున 9వ విడత హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 7 శాతం గ్రీన్ కవర్ పెరిగినట్లు ఆయన అన్నారు. దేశంలో అత్యధిక శాతం గ్రీన్ కవర్ పెరిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. హరితోత్సవం నాడు 2.50 లక్షల మొక్కలు నాటడానికి కార్యాచరణ చేసినట్లు, వర్షాలు పడకపోవడంతో, ప్రస్తుతానికి 60 వేల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం 30 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా ఉన్నట్లు, నర్సరీల్లో 60 లక్షల మొక్కలను పెంచుతున్నట్లు ఆయన అన్నారు. సంపదవనాల్లో భాగంగా కలప, పండ్లనిచ్చే మొక్కలు నాటుతున్నట్లు, సుడా,మునిసిపల్ లే అవుట్ల ఓపెన్ స్థలాల్లో పచ్చదనానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక, 9 సంవత్సరాల్లో దేశంలో ఎక్కడా లేని విధంగా పచ్చని తెలంగాణ లక్ష్యంగా కోట్ల మొక్కలు నాటడం జరిగిందన్నారు. సామాజిక బాధ్యత తోనే కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఇండ్లలో, పార్కుల్లో, గ్రామాల్లో, పొలాల్లో అనేక మొక్కలు నాటినట్లు, వీటిని రక్షించే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్, ఇల్లందు మునిసిపాలిటీలకు అవార్డులు వచ్చాయని, ఈరోజు రఘునాథపాలెం గ్రామ పంచాయతీకి అవార్డు వచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఒక మొక్కను పెంచాలన్నారు. జిల్లాకు చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మురికికూపంలా ఉన్న గోళ్లపాడు ప్రాంతాన్ని 11 పార్కులతో సుందరంగా, ఆహ్లాదకరమైన ప్రాంతంగా చేసినట్లు, ఒకప్పుడు దుర్గాధభరితమైన ప్రాంతంగా ఉన్నలకారం ఇప్పుడు నగరంలో ఎంతో విలువైన ప్రాంతంగా మారిందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కులు ఇంకా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో అటవీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో 2023 నర్సరీ డైరెక్టరీని ఆవిష్కరించారు. విశిష్ట సేవలు అందించిన అటవీ శాఖ సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, రఘునాథపాలెం జెడ్పిటిసి ప్రియాంక, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని గ్రామాలే హరితహారం లక్ష్యం



అన్నపురెడ్డిపల్లి జూన్ 19 (మనం న్యూస్): పచ్చన గ్రామాలే హరితహారం కార్యక్రమ లక్ష్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు అన్నారు. మండల కేంద్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో, అబ్బుగూడెం పల్లె ప్రగతి లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా హరితహారదినోత్సవ కార్యక్రమని సోమవారం చేపట్టారు. హరితహార దినోత్సవానికి భారీగా ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భారత లావణ్య,సర్పంచ్ బొడ పద్మ,ఎంపీడీవో అన్నపూర్ణ,స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ షాహిన,బిఆర్ఎస్ నాయకులు భారత రాంబాబు, చల్లారాంబాబు, బోయినపల్లి గోపీనాథ్, జ్యోతి,వివోఏలు,పంచాయతీ కార్యదర్శిలు ఖాదర్, గురునాథం, సర్పంచ్ కురం ప్రమీల,ఉప సర్పంచ్ కర్రి వెంకటేష్,ఎంపీటీసీ కురం వెంకటలక్ష్మి, ఫీల్ అసిస్టెంట్ అనిల్,వార్డు నెంబర్ పోతిని చిన్న వీరమ్మ .బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరావు, మరకల లక్ష్మారెడ్డి ,కురం రాముడు, అంగన్వాడి సిబ్బంది,వెలుగు సిబ్బంది,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## బాలికల కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే మెచ్చా



దమ్మపేట, జూన్ 19 (మనం న్యూస్) : మండలంలోని అంకంపాలెం(గ్రామం)లోని ప్రభుత్వ గురుకుల బాలికల కళాశాల ప్రాంగణంలో అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు మొక్కలు నాటారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. అలాగే ఇంటర్ ఫస్టియర్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమైన గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందించాలనే గొప్ప సంకల్పం హరితహరానికి ఉందని అన్నారు. విద్యార్థులు కూడా చురుకుగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వారి సంరక్షించు కోవలను సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎంపీటీసీ సోడెం లక్ష్మి,సర్పంచ్ లావణ్య భరత్, అర్లపెంట సర్పంచ్ వంక ముత్యాల రావు, కొయ్యల అచ్యుత్ రావు, రాయల నాగేశ్వరరావు, ప్రభాకర్, రమేష్, ఎండిఓ నాగేశ్వరరావు ఎమ్మార్వో స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులను ప్రభుత్వం ఆదుకోవాలి



దమ్మపేట, జూన్ 19(మనం న్యూస్): మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని దమ్మపేట తహశీల్దార్ స్వామికి దమ్మపేట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు చిన్న శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ మున్నూరు కాపులను ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే 33 జిల్లా కేంద్రాల్లో రెవెన్యూ డివిజన్లో అధికారులకు మండల కేంద్రాల్లో తహశీల్దార్లకు వినతిపత్రాలు అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చిన్న శెట్టి సత్యనారాయణ చవ్వ వెంకట్ , ఆకుల పిచ్చయ్య , చిన్న శెట్టి సత్యనారాయణ (చిన్న బాబు) బత్తుల నరసరావు, చిన్న శెట్టి చిట్టిబాబు, కోరుకొండ భాస్కర్ పగడాల కృష్ణారావు, గోర్ల సత్యనారాయణ కాళహస్తి సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తులకు చేయూత పథకం అమలు చేయాలి



భద్రాచలం, జూన్ 19(మనం న్యూస్) : మున్నూరు కాపు కుటుంబాల వారికి కూడా చేయూత పథకం క్రింద లక్ష రూపాయలు వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వనున్నట్లు నాయకులు తెలిపారు. భద్రాచలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తమ్మళ్ల వెంకటేశ్వర రావు(టివి) కార్యదర్శి శశి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులకు కూడా ఈ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్ల నిధిని ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఏ రాజకీయ పార్టీ అయినా మున్నూరు కాపులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి కృష్ణ ,వారాల వేణు,కిషోర్, పొగాకు లక్ష్మణ్, మల్లెల లోకేష్ కాపుల వెంకటేశ్వర్లు ,నాయకులు పాల్గొన్నారు.

# ఐఐటిలో మెరిసిన గిరి బిడ్డలు

- ఇంటర్ లో సైతం విజయ ఢంకా
- అభినందించిన ఐటిడిఎ పిఓ



భద్రాచలం, జూన్ 19 (మనం న్యూస్): జిల్లాలోని గిరిజన గురుకులాల్లో చదువుతున్న గిరి బిడ్డలు తమ ప్రతిభను చాటారు. ఐఐటీలో సీట్లు సాధించారు. ఇంటర్లో రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ స్థానాల్లో నిలబడ్డారు. ఈ నేపథ్యంలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ఆ విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఐఐటి అడ్వాన్స్ ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకులంకు చెందిన కోర్స లక్ష్మి ఐఐటి ర్యాంకు సాధించింది. ఈ విద్యార్థినికి ప్రతిష్టాత్మక ఐఐటి కళాశాలలో సీటు వచ్చే అవకాశం ఉంది.ఇదే కళాశాలలో విద్యను అభ్యసించిన మరో 11 మంది బాలికలు ఐఐటీలో క్వాలిఫై అయ్యారు. ఇంటర్ ఎచ్ఈసి లో ఎస్టి విభాగంలో జి నవ్య, సి ఎస్ గ్రూపులో కనితి త్రిష, ఏటి గ్రూపులో తాటి కీర్తన, ఐఎం గ్రూపులో లక్ష్మి సౌభాగ్య, పి ఎస్ టి టి గ్రూపులో సోయం మహేశ్వరి రాష్ట్రస్థాయిలోనే గురుకులాల్లో ప్రథమంగా నిలిచారు. రఘునాదపాలెంలోని ఎస్ఓఈ లో చదివిన ఎస్టి విభాగం నుంచి బి.ప్రవీణ్ ఐఐటీ అడ్వాన్సులో 63 ర్యాంకు పొందారు.జె.బాలాజీ 380 వ ర్యాంక్, డి.శివాజీ 438 వ ర్యాంక్ సాధించగా, 1500 లోపు ర్యాంకు 12 మంది విద్యార్థులు పొందారు. దమ్మపేటకు చెందిన ఐదుగురు బాలురు ఐఐటి అడ్వాన్సులో ర్యాంకులు పొందారు. మరో ఏడుగురు క్వాలిఫై అయ్యారు. కిన్నెరసాని గురుకులంకు చెందిన బి. చందు ఐఐటీలో సీటు పొందాడు. మరో నలుగురు క్వాలిఫై అయ్యారు. వీరందరినీ భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఎంతగానో మెచ్చుకున్నారు. జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ గిరిజన బాల బాలికలు దేశ స్థాయి పరీక్షలో సైతం రాణించటం అభినందించదగ్గ విషయం అన్నారు. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో వివిధ కళాశాలలో చదివిన బాల బాలికలకు జేఈఈ అడ్వాన్సడ్ లో మొత్తం 18 మందికి డైరెక్ట్ ర్యాంకులు,26 మందికి ప్రిపరేటరీ ర్యాంకులు, ఒకరికి ఆలిండియా ర్యాంకు వచ్చిందని ఇది హర్షించదగ్గ పరిణామం అని పిఓ గారు ఆనం దోత్సవాలు వ్యక్తం చేశారు. బాల బాలికల ప్రగతికి కృషి చేసిన ఆర్.సి.ఓ, ప్రిన్సిపల్స్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని కూడా పిఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటీడీఏ ఏపీఓ జనరల్, గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి, డి.డి శ్రీ హెచ్ డేవిడ్ రాజ్ , ఎస్ఓఈ ఖమ్మం ప్రిన్సిపాల్ ఎం.బాలస్వామి ,భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపల్ ఎం దేవదాసు , కిన్నెరసాని గురుకులం ప్రిన్సిపాల్ ఎస్. రవికుమార్ , దమ్మపేట గురుకులం ప్రిన్సిపాల్ జానూ నాయక్, లెక్చరర్స్, తల్లిదండ్రులు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు మణిహారం హరితహారం



బూర్గంపహడ్, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణ హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా ముసలిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సందేళ్లపాడు ఫారెస్ట్ నర్సరీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పాల్గొని ఫారెస్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులతో మొక్కలు నాటారు. అనంతరం పలువురు ఫారెస్ట్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలోబూర్గంపహడ్ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా నాయకులు కామిరెడ్డి రమ కొండా రెడ్డి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ జలగం జగదీష్,ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరు పల్లి వంశీ,బిఆర్టియూ ప్రసిడెంట్ సానికొమ్ము శంకర్ రెడ్డి,సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు చైతన్య రెడ్డి, టౌన్ యూత్ వైస్ ప్రెసిడెంట్ చట్టు ఆంజనేయులు, మండల యంగ్ అండ్ డైనమిక్ యూత్ లీడర్ గుంటుపల్లి రామకృష్ణ,యూత్ ప్రసిడెంట్ నాని,ముఖ్య నాయకులు కోనకంచి శ్రీను,గాదె నర్సిరెడ్డి,గుల్ మహ్మద్,మందా ప్రసాద్,కుమ్మరిపల్లి నాగరాజు,ఏసుబ్,శ్రీను,రాజు అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులతో పాటుపార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,యువజన విభాగం నాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరిత తెలంగాణనే ధ్యేయంగా హరితోత్సవం



- మండల పరిషత్ స్పషల్ ఆఫీసర్ నాగలక్ష్మి

భద్రాచలం ,జూన్ 19( మనం న్యూస్ ): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం తెలంగాణ హరితోత్సవం కార్యక్రమం కూ నవరం రోడ్ లో గల పల్లె ప్రకృతి వనంలో గ్రామ పంచాయతీ వారి ఆ ధ్వర్యంలో సుమారు వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి మండల పరి షత్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిత తెలంగాణనే లక్ష్యంగా ఈ హరితోత్సవం చేపట్ట డం వలన పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని, భవిష్యత్ తరాల వారికి చక్కటి వాతావరణం అందించిన వారమౌతామని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటం విధిగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. గత పద మూడు సంవత్సరాల నుండి మొక్కలు నాటటం వాటి పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి వారు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రీన్ భ ద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, గౌరవాధ్యక్షులు బోగాల శ్రీనివాస రెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు, లీగల్ అడ్వైజర్ పామరాజు తిరుమల రావు, ఆర్. ఐ. నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





అన్నపురెడ్డిపల్లి జూన్ 19 (మనం న్యూస్ ): మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణావత్ బీముడు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వస్తుందని,మా యువ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని అవుతాడన్నారు.ఈ కార్యక్రమంలో చల్లా పుల్లయ్య,చల్లా రమేష్ ,ఇనపనూరి రాంబాబు,ఎస్.కె చిన్న నాగులు మీరా,నూకల శ్రీను, రెక్కల వెంకటేశ్వర్లు, మల్లెల శ్రీకాంత్, పుప్పాల రామకృష్ణ, మల్లెల సీతారాములు, దుబ్బా కుల శ్రీను, పోతిని నాగేశ్వరరావు, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నంద్యాల కృష్ణారెడ్డి, నూకల శ్రీను, ఎస్కే సైదులు, నూకల నితీ ష్ బత్తుల నాగయ్య, రేగుల గోపాల్,ఎస్కే గాలిబు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కులస్తులకు చేయూత పథకం అమలు చేయాలి




చర్ల, జూన్ 19 (మనం న్యూస్) : మున్నూరు కాపు కుటుంబాల వారికి కూడా చేయూత పథకం క్రింద లక్ష రూపాయలు వర్తింపచేయాలని చర్ల మున్నూరుకాపు మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మున్నూరు కాపు మండల అధ్యక్షులు విస్సా నాగభూషణం, కార్యదర్శి గుండెపూడి భాస్కర రావు, సంఘం నాయకులు జవ్వాది రవి కుమార్, ఎడ్ల సత్తిబాబు, ఆవుల శివప్రసాద్, బండి వేణు, గాలి గోపాలకృష్ణ, ఆవుల శ్రీనివాసరావు, జవ్వాది మురళీకృష్ణ, ఆలవాల బాలు, కొండ ముక్కల నాయుడు, పుప్పాల నరసింహారావు, పటేల్ వెంకటేశ్వరరావు, రుషి, పంజా రాజు, ఆవుల పుల్లారావు, ఎడ్ల దాసు, పరిటాల సంతోష్, రాత్నాల రత్నాల శ్రీరాంమూర్తి, ముగ్గ నాగరాజు, కర్నాటి ప్రసాద్, సంగం నాయకులు మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఓ ప్రభంజనం

- కదులుతున్న పల్లెలన్నీ కారు, సారు వైపే
- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

ఆర్మూర్, జూన్ 19 (మనం న్యూస్): రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఓ ప్రభంజనమని, ఏ ప్రాంతానికి వెళ్లినా పల్లెలన్నీ కారు, సారు వైపే కదులుతున్నాయని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆలూరు, రామచంద్రపల్లి, చిన్నాపూర్ , అయిలాపూర్ తదితర గ్రామాలకు చెందిన రైతులు, యువకులు, మహిళలు, వికలాంగులు, పలు కుల సంఘాల ప్రతినిధులు వందల సంఖ్యలో ఇప్పటివరకు తాం ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీలకు గుడ్ బై చెప్పి సోమవారం జీవన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అంకాపూర్ లోని జీవన్ రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో వారికి గులాబీ కండువాలు కప్పిన



ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అద్భుతమైన పాలన చూసి ప్రజలంతా బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో కేసీ ఆర్ పాలన సాగుతోందన్నారు. నాడు విలయతాండవం చేసిన దుర్భిక్ష పరిస్థితుల నుంచి నేడు అభివృద్ధి, సంక్షేమం విరాజిల్లుతున్న సుభిక్ష పరిస్థితులు కళ్లముందున్నాయన్నారు. నాడు సంక్షోభం, నేడు సంక్షేమం. నాడు పెండింగ్ ప్రాజెక్టులు, నేడు రన్నింగ్ ప్రాజెక్టులు, నాడు మహిళల కంట్లో కన్నీళ్లు, నేడు ప్రతీ ఇంట్లో మంచినీళ్లు ఇదే కెసిఆర్ మార్కు పాలన అని కొనియాడారు. రాష్ట్రంలో కొనసాగుతోన్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను చూసి వివిధ పార్టీల నుంచి గంప గుత్తంగా బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఇరవై రోజుల్లో నియోజకవర్గంలోని 10వేల మంది గులాబీ గూటికి చేరినట్లు తెలిపారు.

## ఎన్.గోపికి ప్రొఫెసర్ జయశంకర్ సాహిత్య పురస్కారం



నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 19 (మనం న్యూస్): భారత జాగృతి ప్రొఫెసర్ జయశంకర్ విశిష్ట సాహిత్య పురస్కారానికి డాక్టర్ ఎన్.గోపి ఎంపికైనట్లు భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21వ తేదీన హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో జరిగే కార్యక్రమంలో అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నా రు. సాహిత్యం లో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహి తీ మూర్తులకు భారత జాగృతి ఈ అవార్డు ఇవ్వనుంది. ఈ అవా ర్డు ప్రదానాన్ని ఈ ఏడాది నుంచే ప్రారంభించగా, తొలి అవా ర్డును గోపి అందుకోనుండడం విశేషం. ఆయన ఇప్పటికే 56 పు స్తకాలు రచించగా, అందులో 26 కవితా సంకలనాలు, ఏడు వ్యా స సంకలనాలు, ఐదు అనువాదాలున్నాయి. ఆయన రచనలు అన్ని భారతీయ భాషలలోకి అనువాదం అవడంతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి భాషలలోకి అనువాదమయ్యాయి. గోపి తెలుగు యూనివర్సిటీకి విసిగా వ్యవహరించడంతో పాటు కాకతీయ, ద్రవిడ యూనివర్సిటీలకు ఇన్చార్జి వైస్ ఛాన్సల ర్‌గా విధులు నిర్వహించారు.

## డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య



ఆర్మూర్, జూన్ 19 (మనం న్యూస్): డిగ్రీ విద్యార్థిని ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన నిజా మాబాద్ జిల్లా ఆర్మూర్‌లో ఆది వారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణంలోని ఎస్సీ ఉమెన్స్ హాస్టల్లో ఉంటున్న డిగ్రీ విద్యార్థిని గోలి రక్షిత ఉరివేసుకుని బలన్మ రణానికి పాల్పడింది. స్థానికంగా ఉన్న నరేంద్ర డిగ్రీ కళాశాలలో రక్షిత డిగ్రీ మూడో సంవత్సరం చదువుతుంది. ఆదివారం రాత్రి స్నేహితులంతా భోజనం చేస్తుంటే రక్షిత తినకుండా గదిలోకి వెళ్లింది. ఎందుకు తినడం లేనితోటి స్నేహితులు అడగగా, కాసే పటి తర్వాత తింటానని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయింది. గం ట తర్వాత రక్షితకు మిత్రులు కాల్ చేయగా లిఫ్ట్ చేయలేదు. ఏమైందోనని వార్డెన్ ఆమె గది వద్దకు వెళ్లగా తలుపు గడియ పెట్టిఉంది. కిటికీలో నుంచి చూడగా రక్షిత ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే వార్డెన్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదే హాన్ని ఆర్మూర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటనకు సంబం ధించిన వివరాలు తెలియవలసి ఉంది.

## రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలి



హుజూర్‌నగర్, జూన్ 19, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కేంద్రంలో సోమవారం రైతుసంఘం ఆధ్వర్యంలో రైతులకు తక్షణమే రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, పల్లె వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ... రైతురుణ మాఫీకి వెంటనే నిధులను విడుదల చేసి రైతులను ఋణ విముక్తులను చేయాలని, ఖరీఫ్ సిజన్‌లో రైతులకు అవగాహణ కార్యక్రమాలు చేపట్టి సబ్సిడీపై ఎరువులు విత్తనాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, రైతుసంఘం నాయకులు రేపాకుల మురళి, పిన్నపురెడ్డి వెంకట్‌రెడ్డి, పోషనబోయిన హుస్సేన్, రేపాకుల వెంకన్న, సత్యనారాయణరెడ్డి, శ్రీను, సాయి, వెంకట్, శ్రీనివాస్‌రావు, గుర్వయ్య, చందు, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ హరితోత్సవం

- మొక్కలు నాటిన కలెక్టర్

బాల్కొండ, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతీ చోట విస్తృత స్థాయిలో మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మెండోరా, మోర్తాడ్ మండలాల్లో హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొనగా, ప్రజాప్రతినిధులు, వివిద శాఖల అధికారులు భాగస్వాములయ్యారు. ముందుగా మెండోరా మండలంలోని పోచంపాడ్ గ్రామంలో గల శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దిగువ భాగంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ దశాబ్ది సంపద వనాలు క్షేత్రంలో అధికారులు, విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మోర్తాడ్ మండలం దొన్పాల్ గ్రామ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ అటవీ భూమిలో డిఎఫ్ఓ వికాస్ మీనా తో కలిసి వివిధ రకాల మొక్కలను పెద్ద ఎత్తున నాటారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు హాజరవగా, వారికి హరితహారం కార్యక్రమం ప్రాధాన్యత గురించి అటవీ శాఖ అధికారులు వివరించారు. హరితహారం ద్వారా రాష్ట్రంలో పెంపొందించబడిన అటవీ విస్తీర్ణం, విస్తృత స్థాయిలో పెరిగిన పచ్చదనం గురించి తెలియజేశారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేశారు. 2014కు ముందు నెలకొని ఉన్న పరిస్థితి, ప్రస్తుతం వృద్ధి చెందిన అటవీ వనాల గురించి శాటిలైట్ ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా వివరించడం విద్యార్థులను ఆకట్టుకుంది. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గు



రించి కలెక్టర్ నొక్కి చెప్పారు. హరితహారం కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా పకడ్బందీ పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తుండడంతో చేకూరిన ప్రయోజనాలు, రాష్ట్రానికి వరించిన అవార్డుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. మండుటెండను సైతం ఖాతరు చేయకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా హరితోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలుగా ఆయా గ్రామాల్లో నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలను సందర్శిస్తూ ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటారు. పల్లె ప్రకృతి వనాలు, నర్సరీల వద్ద అందమైన రంగవల్లులు వేసి, పూల దండలు, మామిడి ఆకు తోరణాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఆర్డిఓ చందర్, డి సి ఓ సింహాచలం, ఎఫ్ డి ఓ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరితోత్సవం





- మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్

భీంగల్, జూన్ 19 (మనం న్యూస్): రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న అత్యంత ప్రధాన సమస్య అడవులు అంతరించడమన్నారు. అడవులను కాపాడుకోకపోతే మానవాళి మనుగడకే ముప్పు అని శాస్త్రవేత్తలు ఎంత హెచ్చరించిన ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని హరితహారం ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, పరిరక్షించే కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో సాగించాలనే స్ఫూర్తితో హరితహారానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ తొమ్మిదేళ్లలో హరితహారం ఫలితాలు అబ్బురపరిచేలా ఉన్నాయని, 2015 - 21 మధ్య 6.85% గ్రీనరీ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల బాలభగత్, కౌన్సిలర్లు బోర్ లింగం, సతీష్ గౌడ్, సిహెచ్ గంగాధర్, ముత్తెన్న, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

- రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడికి సహాయం



ఆర్మూర్, జూన్ 19 (మనం న్యూస్): రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధున్ని చూసి చలించిన ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి తన వాహనాన్ని నిలిపి సదరు క్షతగాత్రున్ని తక్షణమే ఆస్పత్రికి పంపించి మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆర్మూర్ అర్బన్ పార్క్‌కు వెళ్తున్న క్రమంలో అంకాపూర్ గ్రామం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు గాయపడి ఉండడాన్ని జీవన్ రెడ్డి గమనించారు. తక్షణమే తన వాహనాన్ని నిలిపివేసి, చికిత్స నిమిత్తంగా వృద్ధున్ని దగ్గరుండి ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఫోన్ ద్వారా కోరారు. ఎమ్మెల్యే క్షతగాత్రుడికి సహాయం చేసే పనిలో నిమగ్నమై ఉంటే, అటుగా వెళ్తున్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాత్రం అలాగే చూస్తూ నిలిచిపోయారు. వృద్ధుని విషయంలో తక్షణమే స్పందించి సకాలంలో చికిత్సనందేలా చేసి మనవత్వాన్ని చాటుకున్న జీవన్‌రెడ్డి తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



హుజూర్‌నగర్, జూన్ 19 మనం న్యూస్: రాహుల్‌గాంధీ 53వ జన్మదినం సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,పాలు, బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర ప్రభావం దేశ ప్రజలను మతవిద్వేషాలకు దూరంగా ప్రేమ, ఐక్యమత్యంతో ముందుకు సాగేలా ఆలోచనలో పడవేసిందని, జరగబోయే తెలంగాణ ఎన్నికల్లో, దేశ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయభేరి మోగిస్తుందని భావిభారత ప్రధానిగా రాహుల్‌గాంధీ నియామకం జరగడం తథ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావన్‌కుమార్, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, రామ్మూర్తి, సుదర్శన్, మట్టయ్య, రాము, ఉద్దండు, పెద్దబ్బాయ్, సావిత్రి, గోపిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటమ్మ, ఠాగూర్, రాములు, కార్తీక్, జయరాజు, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ డా. కరణ్‌కుమార్, గైనకాలగిస్ట్ డా. సింధు, డా. ధశరధ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## హరితహారం దేశానికే ఆదర్శం



పెద్దఅడిశర్లపల్లి, జూన్ 19 (మనం న్యూస్): నల్గొండ జిల్లా పి.ఏ. పల్లి మండలం ఘనపురం గ్రామంలో తెలంగాణ దశబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనపురం గ్రామ పంచాయతీ లో హరితహారం తొమ్మిదో విడత కార్యక్రమములో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. భూభాగంలో 33% పచ్చదన ఉంటేనే వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుంది. పెరుగుతున్న జనాభా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులు తరిగిపోతున్నాయి. దీనివల్ల వాతావరణం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి వర్షపాతం తగ్గుతుంది వాతావరణ సమతుల్యం దెబ్బతింటుంది మానవ జీవితం దెబ్బతింటుంది మానవ జీవితం అల్లకల్లోలం అవుతుంది. ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నాలు ప్రారంభించింది భూభాగంలో 31%పచ్చ దనం ఉండాలని లక్ష్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి తెలంగాణ హరితహారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

### ఘనపురం సర్పంచ్ తోటకూరి పరమేష్

అధ్యక్షతన మొక్కలను నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మండల ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి,వైస్ ఎంపీపీ,అర్వపల్లి సరిత నరసింహ, పి.ఎ.సిఎస్ చైర్మన్ ఎల్గురివల్లపు రెడ్డి, ఎంపీడీవో మోహనరెడ్డి,ఏపీఓ శ్రీనివాస్,జూనియర్ అసిస్టెంట్ రవితేజ, దేవరకొండ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ ఎర్ర యాదగిరి,పంచాయతీ కార్యదర్శి ఎంపీటీసీ సంధ్యా జానయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం



భువనగిరి, జూన్ 19 (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని 17వ వార్డు శ్రీరామ్ నగర్ కు చెందిన అందే రాములమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందగా విషయం తెలుసుకున్న 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. మృతురాలికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని తెలియ జేయ డం జరిగింది. అంత్యక్రియల నిమిత్తం ఆర్ధిక సాయంగా 5,000 వేల రూపాయలు ఇ వ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వా ర్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్, వార్డ్ అధ్యక్షులు గాదె శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు కిరణ్, పిలక సతీష్, ఆనంద్, రామకృష్ణ, దినేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- వాడవాడల హరితహారం



గరిడేపల్లి, జూన్ 19, మనంన్యూస్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని గానుగబండ, పరెడ్డిగూడెం, మర్రికుంట గ్రామాల్లో చేపట్టిన హరితహార కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 7శాతం గ్రీన్‌రెషియో పెరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమంలా రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభావం చూపని నైరుతి ప్రవేశం

- మండుతున్న ఎండలతో జనం బెంబేలు
- మరో రెండ్రోజులు అత్యధిక ఉష్ణోగ్రతలు
- అరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ



హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్): నైరుతి రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ భానుడి ప్రతాపం కొనసాగు తూనే ఉంది. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు విలవిలలాడుతున్నారు. ఓ వైపు మాడు పగిలే ఎండలు.. మరోవైపు వడగాలులు, తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఈ నాలుగైదు రోజుల్లోనే ఉత్తరభారతదేశంలో వడదెబ్బతో ఇప్పటికే దాదాపు 100 మందికి పైగా మరణించినట్లు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో వాతావరణ శాఖ అలర్ట్ జారీ చేసింది. రెండ్రోజుల పాటు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా 44 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణశాఖ సూచించింది. దీంతో రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. మరో వైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రాగల రెండు రోజుల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ వడగాలులు వీచే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో రాబోయే మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా గడిచిన 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వనపర్తి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్న నేపథ్యంలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే.. ఎండ వేడి నుంచి ఉపశమనం పొందడంతోపాటు.. వడదెబ్బ వారి నుంచి తప్పించుకోవచ్చు.. ఎండ బాగా వచ్చే సమయంలో చల్లని ప్రదేశాల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు ఎండలోకి వెళ్లకపోవడమే మంచిది. ఎండ బాగా వచ్చే సమయంలో చల్లని ప్రదేశాల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలి. సాధ్యమైనంతవరకు ఎండలోకి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు.

## పలు రైళ్లు రద్దు

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ల పరిధిలో మౌలిక వసతుల నిర్వహణకు సంబంధించిన పనుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా... గుంతకల్ బోధన్ రైలు సమయంలో తాత్కాలికంగా మార్పులు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు హైదరాబాద్ జంట నగరాల్లో 23 ఎంఎంటిఎస్ రైళ్లను వారం రోజుల పాటు రద్దు చేస్తుండగా... ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులు ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచించారు. 7753 నెంబర్ గల కాజీపేట డోర్నకల్, 07754 నెంబర్ డోర్నకల్ కాజీపేట, 07755 నెంబర్ డోర్నకల్ విజయవాడ, 07278 నెంబర్ భద్రాచలం విజయవాడ, 07979 నెంబర్ విజయవాడ భద్రాచలం, 07591 నెంబర్ సికింద్రాబాద్ వికారాబాద్, 07592 నెంబర్ వికారాబాద్ కాచీగూడ, 07463 నెంబర్ వరంగల్ హైదరాబాద్, 077666 నెంబర్ సిర్పూర్ టౌన్ కరీంనగర్ రైళ్లను ఈరోజు నుంచి 25 తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. 07765 నెంబర్ కరీంనగర్ సిర్పూర్ టౌన్, 07893 నెంబర్ నిజామాబాద్ కరీంనగర్ రైళ్లను 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. 07894 నెంబర్ గల కరీంనగర్ నిజామాబాద్, 07751 నెంబర్ వాడి కాచిగూడ, 07752 నెంబర్ ఫలక్ నుమా వాడి, 17003 నెంబర్ కాజీపేట సిర్పూర్ టౌన్, 17004 నెంబర్ బాల్ హర్షా కాజీపేట, 17034 నెంబర్ సిర్పూర్ టౌన్ భద్రాచలం, 17035 నెంబర్ కాజీపేట బాల్ హర్షా రైళ్లను ఈరోజు నుంచి 25వ తేదీ వరకు క్యాన్సిల్ చేశారు. 17033 నెంబర్ భద్రాచలం బాల్ హర్షా, 17036 నెంబర్ బాల్ హర్షా కాజీపేట రైళ్లను 20వ తేదీ నుంచి 26 వరకు రద్దు చేశారు. ఇవే కాకుండా 07596 కాచీగూడ నిజామాబాద్, 07593 నెంబర్ నిజామాబాజ్ కాచీగూడ, 07853 నెంబర్ నిజామాబాద్ నాందేడ్, 07791 నెంబర్ కాచీగూడ నడికూడే, 07792 నెంబర్ నడికూడే కాచీగూడ రైళ్లను కూడా 25వ తేదీ వరకు పాక్షికంగా రద్దు చేశారు. 07854 నెంబర్ గల నాందేడ్ నిజామాబాద్ రైలును 25 వ తేదీ వరకు రద్దు చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ విడుదల చేయాలి

హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్): ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని చెప్పుకుంటున్న సర్కార్ వారి సమస్యలకు పరిష్కారం చూపాలని బిజెపి అధ్యక్షులు బండి సంజయ్కుమార్ పేర్కొన్నారు. సోమవారం సిఎం కెసిఆర్‌కు లేఖలో పేర్కొంటూ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యోగులతోపాటు పెన్షనర్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలని కోరారు. ఉద్యోగులకు నెలనెలా సక్రమంగా జీతాలివ్వడం లేదని, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు సైతం సకాలంలో పెన్షన్ ను ఇవ్వకపోవడం బాధకరమన్నారు. గత రెండు నెలలుగా చాలా జిల్లాల్లో రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వడం లేదని వృద్ధాప్యంలో అనేక ఆరోగ్య సమస్యలుంటాయని, ఆసుపత్రులకు, మెడిసిన్, పౌష్టికాహారం కోసం డబ్బులు తప్పనిసరిగా అవసరమవుతాయి ఇది తెలిసి కూడా వారికి పెన్షన్ సకాలంలో చెల్లించకపోవడం సరికాదన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు అదే రోజున రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పిన మీ మాట ప్రకటనలకే పరిమితమైందని, నెలల తరబడి రిటైర్డ్ ఉద్యోగులంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలోనే 460 మంది ఉద్యోగుల పెన్షన్ ఫైళ్లు ఆర్థికశాఖ వద్ద పెండింగ్లో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వేలాది మంది మంది రిటైర్డ్ ఉద్యోగులది ఇదే పరిస్థితి ఉందన్నారు. ఈ నెలాఖరుతో మొదటి పీఆర్సీ గడువు ముగియబోతోందని, వచ్చే నెల నుండి కొత్త పీఆర్సీ అమల్లోకి రావాలి, కానీ ఇప్పటి వరకు కమిషన్ నియమించకపోవడంతో ఉద్యోగులను, ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం ప్రజలందరి కోసం పని చేయాలన్నది ప్రజాస్వామ్యంలో ప్రాథమిక సూత్రమన్న విషయాన్ని విస్మరించరాదన్నారు. తక్షణమే పెన్షనర్లందరికీ పెన్షన్ విడుదల చేయాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తక్షణమే పీఆర్సీ వేసి ఉద్యోగులు, పెన్షనర్లు ఆశిస్తున్న విధంగా వేతనాలు, డీఏ పెంచాలని లేనిపక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన ఉద్యమిస్తామని పేర్కొన్నారు.




## మాట ఇచ్చి తప్పిన ఎమ్మెల్యేలకు ఓటమి తప్పదు

- ప్రజా ప్రతినిధులను గ్రామాల్లో ప్రతిఘటిస్తాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి

గార్ల, జూన్ 19 (మనం న్యూస్): రామాపురం పాకాల ఏటిపై హై లెవల్ వంతెన నిర్మాణం చేపడ తామని చెప్పి ఈ ప్రాంత ప్రజల ఓట్లతో గెలిచిన కోరం కనకయ్య, బాణోత్ హరిప్రియలు గెలిచిన తరువాత ఆ ఊసే మరచి ఏమాత్రం ప్రయత్నం చేయకుండా 24 గ్రామాల ప్రజలను మోసం చేసారని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులను గ్రామాల్లోకి రనివ్వమని, వారిని చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్తామని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వైస్ ఎంపీపీ కట్టే బోయిన.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారంనాడు రాంపురం పాకాల యేటి హై లెవల్ వంతెన నిర్మించాలని మద్దివంచ నుండి పాకాల యేటి వరకు సీపీఐ పార్టీ ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించి పాకాల ఎటి వద్ద మహాధర్నా నిర్వహించి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ పాదయాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారది జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో కట్టెబోయిన శ్రీనివాస్, జంపాల వెంకన్న, రాగం రమేష్, కృష్ణ మూర్తి, దూపాటి జనార్ధన్, దారావత్ వీరన్న, మాగం లోకేష్, సింగు రమేష్, దార్ల నాగేష్, నాగరాజు, ఇరుగు వెంకటేష్, మాగం రంగయ్య, అమృతమ్మ, వెంకటనర్సమ్మ, బాలమ్మ, ముంగి బాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదినం

- రాహుల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ షర్మిల

హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రాజకీయ ప్రముఖులంతా సోషల్ మీడియా వేదికగా రాహుల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల కూడా రాహుల్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని రోజులుగా కాంగ్రెస్‌లో షర్మిల పార్టీ విలీనంపై చర్చ జరుగుతోంది. బెంగళూర్‌లో ఇదివరకే డికే శివకుమార్‌తో షర్మిల సమావేశం అయిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌తో షర్మిల తరపున డికే చర్చలు నిర్వహించినట్లు ప్రచారం పెద్ద ఎత్తున నడిచింది. షర్మిల పాలేరు టికెట్ హామీ పొందినట్లు సైతం ప్రచారం జరిగింది. అయితే ఈ విలీనంపై జరుగుతున్న ప్రచారాన్ని షర్మిల కొట్టి పారేశారు. రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో మరోసారి విలీన ప్రచారం జోరందుకుంది. వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల చుట్టూ తెలంగాణ రాజకీయాలు తిరుగుతున్నాయి. షర్మిల పాదయాత్ర చేసినా.. ప్రభుత్వాన్ని విమర్శించినా.. ధర్నాలు చేసినా, నిరసనలు చేపట్టినా.. చివరకు రాహుల్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పడంతో ఇప్పుడు రాజకీయాలు అల్లుకుంటున్నాయి. కాంగ్రెస్‌తో కలిసి షర్మిల.. ముందుకెళ్తున్నారని అంతేకాదు విలీనం కూడా చేయబోతున్నారనే పెద్ద ఎత్తున టాక్ వచ్చింది. ఆ ఆరోపణలను షర్మిల తిప్పికొట్టారు.

## దశాబ్దాల పాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం తెలంగాణ హరితహారం..

- మంత్రి కెటిఆర్ ట్వీట్



హైదరాబాద్, జూన్ 19 (మనం న్యూస్): తెలంగాణ తల్లి ఆకుపచ్చ చీర కట్టుకున్నట్టు.. భూమి తల్లికి పచ్చని రంగేసినట్టు.. ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో తెలంగాణ ప్రాంతం అలరారుతున్నది. దశాబ్దాలపాటు నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం.. నేడు పచ్చని పంటలతో, మైదాన ప్రాంతం నిండుగా దట్టమైన చెట్లతో మూడముచ్చటగా ఉన్నది. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం కార్యక్రమం వల్లే సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. దశాబ్దాల పాటు ధ్వంసమైన పర్యావరణానికి వరం.. మహోద్యమంలో సాగుతున్న తెలంగాణ హరితహారం అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం అంటే.. ప్రజల బతుకుచిత్రాన్ని మార్చడమే కాదు.. ధ్వంసమైన అడవులను పునరుద్ధరించడం.. సకల జీవరాశులను సంరక్షించడం అని యావత్ దేశానికి సగర్వంగా చాటిచెప్పిన దార్శనిక ముఖ్యమంత్రి కేసీఆర్ది అని పేర్కొన్నారు. గ్రేట్ వాల్ ఆఫ్ చైనాను తలదన్నేలా.. ఈ గ్రీన్ వాల్ ఆఫ్ తెలంగాణ నిర్మాణంలో.. భాగస్వాములైన ప్రకృతి ప్రేమికులందరికీ హృదయపూర్వక దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు అని పేర్కొంటూ కేటీఆర్ తన ట్వీట్ ముగించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సాహిత్య పురస్కారానికి డాక్టర్ ఎన్ గోపి ఎంపిక

హైదరాబాద్ : ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విశిష్ట సాహితీ పురస్కారానికి ఆచార్య ఎన్ గోపి ఎంపికయ్యారు. సాహిత్యంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించిన సాహితీ మూర్తులకు భారత జాగృతి ఈ అవార్డు ఇవ్వనుంది. అవార్డును ఈ సంవత్సరం ప్రారంభించగా తొలి అవార్డును ఎన్ గోపి అందుకోనుండడం విశేషం. గోపి ఇప్పటికీ 56 పుస్తకాలు రచించగా అందులో 26 కవితా సంకలనాలు, 7 వ్యాస సంకలనాలు, 5 అనువాదాలు కాగా మిగతావి ఇతరాలు ఉన్నాయి. వారి రచనలు అన్ని భారతీయ భాషలలోకి అనువాదం అవడంతో పాటు జర్మన్, పర్షియన్, రష్యన్ వంటి భాషల్లోకి అనువాదం అయ్యాయి. వీరు తెలుగు యూనివర్సిటీకి వీసీగా వ్యవహరించడంతో పాటు కాకతీయ, ద్రవిడ యూనివర్సిటీలకు ఇంఛార్జి వీసీగా సేవలందించారు. జూన్ 21న ఉదయం అబిడ్స్లోని తెలంగాణ సారస్వత పరిషత్తులో జరిగే కార్యక్రమంలో భారత జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత, ఇతర పెద్దల చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నారు.

## గార్లలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

గార్ల జూన్ 19(మనం న్యూస్): అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సాయి బాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాహుల్ గాంధీ కలకాలం అయురారోగ్యాలతో జీవించాలని దేవుణ్ణి ప్రార్థించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్, మాజీ ఎంపీపీ మలోత వెంకట్ లాల్, జాతీయ శక్తి అవార్డ్ గ్రహీత షంషద్ బేగం మాట్లాడుతూ దేశంలో చీకట్లను చీల్చుకుంటూ ద్వేషాన్ని పారదొలుతు దేశాన్ని ఏకం చేయటానికి కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ప్రజల కష్ట సుఖాలను వింటూ పాదయాత్ర చేసిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాపన్ పల్లి సుందర్ ,లింగాల జెన్నయ్య, అల్లం వెంకటేశ్వర్లు, నరసింహారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోను నాగేష్, సురేష్, దికొండ రాము, మంగీలా నాయక్ ,హరి, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రతి మనిషికి అవసరమైన ప్రాణవాయువుకు పచ్చని చెట్లే మూలం
- 8 విడతలలో 5 కోట్లకు పైగా మొక్కలు నాటాం
- 235 ఎకరాలలో పల్లె ప్రకృతి వనాలు, 388 ఎకరాలలో బృహత్ పల్లె ప్రకృతలి వనాల ఏర్పాటు
- గ్రామపంచాయతీ,మున్సిపాలిటీలలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ నిధుల కేటాయింపు
- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, జూన్ 19 మనం న్యూస్ : మనిషి తన జీవితకాలంలో కనీసం 8 చెట్లను పెంచాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం అంతర్గాం మండలంలోని కుందనపల్లి జిపి పరిధిలో గల రైల్వే బ్రిడ్జ్ వద్ద ఉన్న కన్నాల అటవీ బ్లాక్ లో నిర్వహించిన తెలంగాణ హరితోత్సవ వేడుక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి పాల్గొన్నారు. కుందనపల్లిలోని కన్నాల రిజర్వ్ ఫారెస్ట్‌లో విద్యార్థిని, విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్, రామగుండం ఎమ్మెల్యే మొక్కలు నాటారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద పచ్చదనం పెంపొందించేందుకు జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై రూపొందించిన గ్యాలరిని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాట ఫలితంగా సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి పనులు వివరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తుందని, అందులో భాగంగా హరితోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నాట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ కవర్ పెంచేందుకు 2015 లో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. భూమిపై ఉన్న సమస్త ప్రాణులకు జీవాధారమైన ప్రాణవాయువు ఆక్సిజన్ ను చెట్లు అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. తన జీవిత కాలంలో ప్రతి మనిషి ఆక్సిజన్ అవసరం ఉన్నందున కనీసం 8 చెట్లు పెంచాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణంలో చెట్లు తగ్గిపోతే కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని, కార్బన్డయాక్సైడ్ పెరిగి మన ఊపిరితిత్తులపై ప్రభావం పడుతుందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా లో పరిశ్రమలు, కోల్డ్ బెల్ట్ ఉన్నందున మరింత విస్తృతంగా గ్రీన్ కవర్ పెంచాల్సిన అవసరం ఉందని, దీనికోసం అటవీశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, మున్సిపాలిటీలు సమన్వయంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గత 8 విడతలలో జిల్లాలో 5 కోట్లకు పైగా మొక్కలు నాటామని అన్నారు. హరితహారం క్రింద నాటేందుకు అవసరమైన మొక్కలను మనమే తయారు చేసుకునే దిశగా ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీలో నర్సరీలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో, గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వ కార్యాలయాల్లో, రోడ్డులకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటుతున్నామని తెలిపారు. హరితహారం కింద నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ట్రాక్టర్, ట్యాంకర్ లతో మొక్కలకు వాటరింగ్ చేస్తున్నామని, ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మన జిల్లాలో 235 ఎకరాలలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి విస్తృతంగా మియావాకి పద్ధతి ద్వారా మొక్కలు నాటామని అన్నారు. ప్రజల భాగస్వామ్యంలో హరితహారం ద్వారా పచ్చదనం గణనీయంగా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో సైతం మొక్కలు పెంచడానికి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుంగం ప్రాంతంలో పరిశ్రమల వల్ల అధికంగా కాలుష్యం ఉంటుందని, మిగిలిన ప్రాంతాల కంటే ఇక్కడ విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ ప్రణాళిక బద్ధంగా చేసిన కృషి ఫలితంగా ఎడారిగా ఉన్న ప్రాంతంలో పచ్చదనం వస్తుందని, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా హరితహారం కార్యక్రమం అమలు చేశామని, ఇంటింటికి అవసరమైన అన్ని రకాల మొక్కలను పంపిణీ చేస్తామని, మొక్కల సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మన భవిష్యత్తు తరాలకు నివాస యోగ్యమైన పర్యావరణాన్ని అందించడం కోసం సీఎం కేసీఆర్ తలపెట్టిన గొప్ప కార్యక్రమం తెలంగాణకు హరితహారం అని, దీనివల్ల దాదాపు 7.7 శాతం గ్రీన్ కవర్ పెరిగినట్లు కేంద్ర అటవీశాఖ పేర్కొనడం మన పనితీరుకు నిదర్శమని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో, మున్సిపాలిటీలలో పచ్చదనం పెంచేందుకు స్థానిక సంస్థల బడ్జెట్లలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ గా కేటాయించాలని సీఎం కేసీఆర్ నిబంధన విధించారని, దీని వల్ల గ్రామాలలో, పట్టణాలలో నర్సరీలు ఏర్పాటు చేసి స్వశక్తి మహిళా సంఘాలకు లాభం చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసుకొని, బ్లాక్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్, అటవీ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని, దీని ఫలితంగా ఫారెస్ట్ సర్వే ఇండియా అనే కేంద్ర సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ కవర్ గణనీయంగా పెరిగిందని అన్నారు. మన గ్రామాలలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి, బృహత్ పల్లె ప్రకృతి వనాలను, నీతి ఆయోగ్ థింక్ ట్యాకం అభినందిస్తూ మిగిలిన రాష్ట్రాలను అనుసరించాల్సిందిగా సూచించిందని, స్థానిక సంస్థల్లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ కేటాయించి పచ్చదనం పెంచే దిశగా పనిచేయడం జరుగుతుందని అన్నారు. మన పరిసరాలలో పెరుగుతున్న పచ్చదనం పట్ల మనకు బాధ్యత కల్పించే దిశగా ప్రభుత్వం హరిత నిధిని ఏర్పాటు చేసిందని, హరిత నిధి ముఖ్యమంత్రి దగ్గర నుంచి ప్రతి ప్రభుత్వ ఉద్యోగి, విద్యార్థులు, టీచర్లు, కాంట్రాక్టర్లు, వివిధ వర్గాల వారు కొంత శాతం నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జడ్పిటిసి ఆముదం నారాయణ, రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎఫ్ఆర్ఓలు సిహెచ్ నాగయ్య, వి.శ్రీనివాస్‌రావు, విద్యార్థిని, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆ గాయం చూశారా?..
# దానికి ఫైన్ వేయడం దారుణం..
### ఐసీసీపై ఆసీస్ లెజెండ్ ఆగ్రహం!



క్రికెట్ ప్రపంచంలో చాలా పాత వైరం ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్. ఈ రెండు జట్ల మధ్య జరిగే యాషెస్ సిరీస్కు చాలా హైప్ ఉంది. అలాంటి సిరీస్ తొలి టెస్టులో ఇంగ్లండ్ వెటరన్ ఆల్రౌండర్ మొయిన్ అలీపై ఐసీసీ కన్నెర్ర చేసింది.అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించింది. గతంలో టీమిండియా స్పిన్నర్ రవీంద్ర జడేజాకు కూడా ఇలాగే ఐసీసీ ఫైన్ వేసింది.ఈ సిరీస్ కోసం రిటైర్మెంట్ వెనక్కు తీసుకున్న మొయిన్ అలీ.. చక్కగా బౌలింగ్ చేసి రెండు వికెట్లు తీసుకున్నాడు. కానీ అన్ని ఓవర్లు వేసే అలవాటు తప్పడంతో అతను స్పిన్ చేసే వేలు బాగా దెబ్బతిన్నది. దీంతో రెండో రోజు ఆటలో తన వేలికి నొప్పి పుట్టకుండా స్ప్రే కొట్టుకున్నాడు. దీంతో అది ఐసీసీ నిబంధనల్లో లెవెల్ వన్ తప్పుగా భావించిన అంపైర్లు.. అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం ఫైన్ వేశారు. దీనిపై ఐసీసీ ఒక ప్రకటన కూడా విడుదల చేసింది. 'ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫర్ ప్లేయర్స్ అండ్ ప్లేయర్ సపోర్ట్ పర్సనల్ నిబంధనల్లో ఆర్టికల్ 2.20ని మొయిన్ అలీ ఉల్లంఘించాడు. దీన్ని అతను ఒప్పుకున్నాడు. ఆట స్ఫూర్తికి విరుద్ధంగా అతని ప్రవర్తన ఉంది' అని ఐసీసీ పేర్కొంది. అయితే ఇలా అతనికి ఫైన్ వేయడం కరెక్ట్ కాదని ఆసీస్ దిగ్గజ స్పిన్నర్ బ్రాడ్ హాగ్ అన్నాడు. అలీ కావాలంటే డ్రెస్సింగ్ రూంకు వెళ్లి స్ప్రే కొట్టుకొని రావొచ్చని, అతనేం కావాలని క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా ఏమీ చెయ్యలేదని హాగ్ అన్నాడు. 'మొయిన్ అలీ తన వేలి గాయం మరింత పెరగ కుండా ఉండటం కోసం స్ప్రే చేసుకున్నాడు. అతను కావాలంటే ఈ స్ప్రేను దాచిపెట్టి కూడా ఉండొచ్చు. కానీ ధైర్యంగా అందరి ముందే ఈ పని చేశాడు. అతని వేలు చూస్తే అంతకుమించి వేరే మార్గం లేదని తెలుస్తోంది. అలాంటప్పుడు ఇలా 25 శాతం ఫైన్ వేయడం సరికాదు' అని హాగ్ ట్వీట్ చేశాడు.


# సాక్షి మాలిక్.. కాంగ్రెస్ తోలు బొమ్మ! బీజేపీ ఎంపీ ఫైర్

న్యూఢిల్లీ: భారత స్టార్ రెజ్లర్, ఒలింపిక్ పతాక విజేత సాక్షి మాల్సి మాజీ రెజ్లర్, బీజేపీ ఎంపీ బబితా ఫోగాట్ మండిపడ్డారు. సాక్షిమాలిక్.. కాంగ్రెస్ పార్టీ తోలు బొమ్మని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ చెప్పినట్లు సాక్షి మాలిక్ చేస్తుందని ఆరోపించారు. మరోవైపు రెజ్లర్ల ఉద్యమాన్ని బబితా ఫోగాట్ తన స్వార్థానికి వాడుకునే ప్రయత్నం చేసిందని సాక్షి మాలిక్ ఆరోపించింది. తన భర్తతో కలిసి ఓ వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసేందుకు ఇద్దరు బీజేపీ నేతలు బబితా ఫొగట్, తీర్థ్ రాణానే అనుమతి ఇప్పించారని ఓ లేఖను కూడా చూపించారు. ఈ వీడియోపై బబితా ఫోగాట్ ఘాటుగా స్పందించింది. 'సాక్షి మాలిక్, సత్యవర్త వీడియో నన్ను బాధించింది. అదే సమయంలో నవ్వొచ్చింది. వాస్తవానికి వారు చూపుతున్న అనుమతి లేఖలో నా పేరు కానీ, సంతకం కానీ లేవు. నిరసనకారులు ప్రధాని లేదా హోం మంత్రిని కలిసి కలవమని వాళ్లకు చెప్పినా వినలేదు. అనుమతి తీసుకుకోండా కాంగ్రెస్ నేతలు ప్రియాంక గాంధీ, దీపేందర్ హుడాల దగ్గరికి వెళ్లారు. ఇప్పుడిప్పుడే ప్రజలకు మీ అసలు రూపం తెలుస్తోంది. నూతన పార్లమెంట్ ఆరంభం రోజున మీ హడావిడి, గంగా నదిలో పతకాలు విసిరేస్తామని చెప్పడం చూస్తుంటే కాంగ్రెస్ నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా మారినట్టు అర్థమవుతోంది'అని బబితా ఫోగాట్ ఘాటుగా వ్యాఖ్యానించింది. అయితే దీనికి కౌంటర్గా సాక్షి మాలిక్ కూడా స్పందించింది. 'సహచరులంతా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే మీరు ప్రభుత్వ ఒడిలో సేద తీరుతున్నారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవకుండా మీ సొంత లాభం చూసుకుంటూ ఇలా హేళన చేయడం సరికాదు'అని ట్విటర్ వేదికగా మండిపడింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ను అరెస్ట్ చేయాలంటూ రెజ్లర్లు గత 6 నెలలకు దేశరాజధాని ఢిల్లీలో ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్తో చర్చలు జరిపిన రెజ్లర్లు నిష్పాక్షికమైన విచారణ చేపడుతామని హామీ ఇవ్వడంతో తమ నిరసనలకు బ్రేక్ ఇచ్చారు. బ్రిజ్భూషణ్ సింగ్పై చార్జిషీట్ దాఖలయ్యాక.. మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, బబితా ఫోగాట్ మాటల యుద్ధానికి తెర లేపడం అందర్నీ విస్మయానికి గురి చేస్తోంది. మరోవైపు బబితా ఫోగాట్ సోదరి వినేశ్ ఫోగాట్ మాత్రం ట్విటర్ వేదికగా న్యాయం కావాలని కోరుతుండటం గమనార్హం.





మనం సినిమా



## మరోసారి రిపీట్ కానున్న
# 'ధమాకా' జోడీ?

మాస్ మహారాజా రవితేజ హీరోగా ప్రస్తుతం టైగర్ నాగేశ్వర రావు మూవీ తెరకెక్కుతోంది. కొత్త దర్శకుడు వంశీ తెరకెక్కిస్తున్న ఈ మూవీ అక్టోబర్ లో విడుదల కానుంది. దీనితో పాటు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో మరొక మూవీ ఈగిల్ కూడా చేయడానికి సిద్ధం అయ్యారు రవితేజ. ఈ మూవీ రానున్న 2024 సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. అయితే వీటితో పాటు గతంలో తనతో డాన్ శ్రీను, బలుపు, క్రాక్ వంటి సక్సెస్ఫుల్ సినిమాలు తీసి మంచి హిట్స్ అందించిన గోపీచంద్ మలినేని తో రవితేజ మరొక మూవీ చేయడానికి సిద్ధం అయినట్లు తెలుస్తోంది.ఈ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మించనుండగా ఇందులో మరొక్కసారి రవితేజ కి జోడీగా శ్రీలీల నటించనున్నారట. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క అనౌన్స్ మెంట్ త్వరలో రానున్నట్లు తెలుస్తోంది. కాగా గతంలో రవితేజ, శ్రీలీల కలిసి నటించిన ధమాకా మూవీ సూపర్ హిట్ కొట్టడంతో ఈ జోడీ మరొకసారి చేయనున్న ఈ సరికొత్త మూవీ పై అందరిలో మంచి క్రేజ్ ఉంది.

## హాట్‌నెస్‌తో రాశిఖన్నా రచ్చ

బబ్లీ బ్యూటీ రాశి ఖన్నా తన క్లీవేజ్ అందాలతో విందు చేస్తూ.. సోషల్ మీడియాలో రెచ్చిపోతూ రచ్చ రచ్చ చేస్తోంది. తాజాగా రాశి ఖన్నా ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన హాట్ ఫోటోస్‌కు భారీగా రెస్పాన్స్ వస్తోంది. 32 సంవత్సరాల వయసులో కూడా పదహారేళ్ల పడుచు పిల్ల వయ్యారాలతో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టింది రాశి ఖన్నా. తన గ్లామర్ తో సోషల్ మీడియాని ఒక ఊపు ఊపి వదిలిపెట్టాలని అందాల యుద్ధమే చేసింది రాశి. ఫొటోల్లో బ్లాక్ కలర్ హాట్ డ్రెస్‌లో రాశి ఖన్నా ఇచ్చిన ఫోజులు అదిరి పోయాయి. దీంతో నెటిజన్లు రాశి ఖన్నా అందం పై క్రేజీ కామెం ట్స్ చేస్తు న్నారు. రాశి ఖన్నాలో ఆ లేత సొగసుల గుమగుమలు ఏమాత్రం తగ్గలేదు అని, ఫిట్ నెస్ కూడా గట్టిగా మెయింటెన్ చేస్తోందని.. రాశి ఖన్నా క్లీవేజే కాదు, ఆమె ఫిజిక్ కూడా పర్ఫెక్ట్ గా ఉందని పోస్ట్ లు పెడు తున్నారు. మొత్తమ్మీద తన క్లీవేజ్ అందాలతో రాశి ఖన్నా మెస్మెరైజ్ చేసింది.



# సలార్ టీజర్‌పై ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




పాన్ ఇండియా స్టార్ హీరో, రెబల్ స్టార్ ప్రభాస్ రాముడు గా, డైరెక్టర్ ఓం రౌత్ దర్శకత్వం లో తెరకెక్కిన ఆదిపురుష్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సాలిడ్ వసూళ్లను రాబడుతోంది. కృతి సనన్ సీత పాత్రలో నటించగా, సైఫ్ అలీఖాన్ రావణాసురుడు పాత్రలో నటించారు. ఈ చిత్రం ప్రేక్షకులను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇప్పుడు సలార్ టీజర్ విడుదల కోసం ప్రభాస్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో శృతి హాసన్ కథానాయికగా నటిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా టీజర్ జూన్ చివరి వారం లేదా జూలై మొదటి వారంలో విడుదలయ్యే అవకాశం ఉంది. త్వరలో దీనికి సంబందించిన అధికారిక ప్రకటన వెలువడనుంది.పృథ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, ఈశ్వరీ రావు, శ్రీయా రెడ్డి, శరణ్ శక్తి తదితరులు ఈ బిగ్గీలో ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. హోంబలే ఫిలింస్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న సలార్ చిత్రానికి రవి బస్రూర్ సంగీత దర్శకుడు గా వ్యవహరిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామా సెప్టెంబర్ 28, 2023న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.